"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినవర్తికి 12 పైసలు, ఆదివారం వంచికి 15 పైసలు

	ఏజెంట్ద్వారా		బోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	22-00	....	29-00
3 నెలలకు	11-25	....	14-50
నెలకు	3-75	....	5-00

VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

వంపుటి 19 వంచిక 214] విజయవాడ 25-10-1969 శనివారం [6 పేజీలు 12 పై.

కంఠకు రక్షణ కలిగించి వారి అందమును ఇనుమడింప చేయును
దర్బారు కాటుక
(రిజిష్టర్డ్)
ఉత్పత్తి దారులు:
రాంబీర్ అండ్ కో.,
బొంబాయి-4
దర్బార్ గంధం. కుంకుమ తయారు చేయువారు

69 60 ఓట్లతో నంబూద్రిపాద్ మంత్రి వర్గం ఓటమి

మార్క్సిస్టు మంత్రులపై అవినీతి ఆరోపణల దర్యాప్తుకు తిరస్కరించిన ఫలితం

గవర్నరుకు ముఖ్యమంత్రి రాజీనామాసమర్పణ

తిరువనంతపురం, అక్టోబరు 24

మార్క్సిస్టేతర మంత్రులతోపాటు, మార్క్సిస్టు మంత్రులపై వచ్చిన (నంబూద్రిపాద్ మినహా) ఆరోపణలపై దర్యాప్తు జరిపించవలసిందిగా కోరుతూ, తమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి. ఎ. మజీద్ ప్రతిపాదించిన తీర్మానాన్ని కేరళ శాసనసభ 69-60 ఓట్లతో ఆమోదించటంతో ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ ఈరోజు మధ్యాహ్నం తన పదవికి రాజీనామా యిచ్చారు.

తన రాజీనామాను, ఇతఃక్రితం రాజీనామా చేయకుండా మిగిలివున్న మంత్రుల రాజీనామాలను శ్రీ నంబూద్రిపాద్ రాష్ట్ర గవర్నర్‌కు మధ్యాహ్నం 2గంటలకు అయిదు నిముషాలకు అందజేశారు.

కమ్యూనిస్టు సభ్యుని తీర్మానం ఆమోదించగానే శాసనసభ నిరవధికంగా వాయిదా పడింది.

నంబూద్రిపాద్ శాసనసభ వెలుపలికి రాగానే గేటువద్ద వేచిన వడువున మార్క్సిస్టు పార్టీ అనుయాయులు 'నంబూద్రిపాద్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు.

నంబూద్రిపాద్‌ను ఉద్దేశించి పురాతన మార్క్సిస్టుపార్టీ రాష్ట్రకార్యాలయానికి తీసుకువెళ్ళారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రాజీనామాను గవర్నర్ ఆమోదించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేవరకు వారి బాధ్యతలను నిర్వహించవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారు.

గవర్నర్‌కు ఏమి నివేదించాలో తోచలేదని అతనికి సహాయకులుగా వున్న ఇద్దరు అధికారులతో నంబూద్రిపాద్ అన్నట్లు చెప్పారు. ప్రత్యామ్నాయ మంత్రివర్గం లేదా రాష్ట్రపతిపాలన ఏర్పడేవరకు తన మంత్రివర్గం తాత్కాలికంగా ప్రభుత్వ విధులను నిర్వహించుకుంటుందని చెప్పారు.

మూడు రోజుల వ్యవధానంతరం కమ్యూనిస్టు సభ్యుని తీర్మానంమీద జరిగిన ఓటింగ్ వివరాలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సభాపతి శ్రీ కె. అప్పుకుట్టన్ నాయర్ ప్రకటించారు. ఆ వివరాలు ఇలా వున్నాయి:

కమ్యూనిస్టు సభ్యుని తీర్మానంపై అనుకూలంగా ఓటు చేసినవారు	69
వ్యతిరేకంగా ఓటు చేసినవారు	60
తటస్థంగా వున్నవారు	1
మొత్తం సభ్యులు	130

తన రాజీనామా ప్రకటనలో నంబూద్రిపాద్ ఇలా అన్నారు:

"అవినీతి, ఆశ్రిత పక్షపాతానికి సంబంధించిన ఆరోపణల విషయమై ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ అక్టోబరు 17 న చేసిన ప్రకటనను సభ పరిశీలించింది. రెవెన్యూమంత్రి శ్రీమతి గౌరి. రవాణాశాఖమంత్రి ఇంటిట్ జార్జ్ అటవీశాఖ మంత్రి శ్రీ యమ్. కె. కృష్ణన్ (ఫిరంకా మార్క్సిస్టులు) కార్మిక మంత్రి మత్తయిమంజూరన్ (కార్మికశాఖల మీద వచ్చిన ఆరోపణల గురించి కూడా దర్యాప్తు న్యాయమూర్తిచే "కమిషన్, ఆఫ్ ఎంక్వయిరీ చట్టం"క్రింద దర్యాప్తు జరిపించాలని ఈ సభ కోరుతున్నది."

పార్టీల బలాబలాలు

నేటికి కేరళ శాసనసభలో వివిధ పార్టీల బలాబలాలు ఇలా వున్నవి.

మొత్తం స్థానాలు	— 134
మార్క్సిస్టుపార్టీ	— 50
ఎస్. ఎస్. పి.	— 6
కర్షక కూటమిలోపార్టీ	— 1
కేరళ సోషలిస్టుపార్టీ	— 1
కమ్యూనిస్టుపార్టీ	— 21
ఐ. ఎస్. పి	— 11
ముస్లింలీగ్	— 14
ఆర్. ఎస్. పి.	— 6
కాంగ్రెస్	— 9
కేరళ కాంగ్రెస్	— 5
ఇండిపెండెంట్‌లు	— 8
	132

ఒక స్థానం ఖాళీగావుంది. మరో స్థానం స్పీకరది. ఎన్నికైన మంది ఇండిపెండెంట్ సభ్యులలో నామినేట్ సభ్యులొకరున్నారు.

964 రోజులు అధికారం

నేడు రాజీనామా చేసిన నంబూద్రిపాద్ మంత్రివర్గం 964 రోజులు అధికారంలో వుంది. 1967 మార్చి 6 వ తేదీన ఈ మంత్రివర్గం ప్రమాణస్వీకారం గావించింది.

1957 లో ఏర్పడిన మంత్రివర్గంకంటే ఈ ప్రభుత్వం 110 రోజులు అదనంగా అధికారంలో వుంది.

స్వాతంత్ర్యానంతరం కేరళలో పదవీచ్యుతి పొందిన పార్లమెంటరీ ప్రభుత్వాలలోయిది నాల్గవది.

1967 జనవరి ఎన్నికలకు ముందు కేరళలో మూడు దపాలు రాష్ట్రపతి పాలన విధింపబడింది. మొత్తం 3 ఏండ్ల 5 నెలల పాటు రాష్ట్రపతి పాలన వుంది.

శాసనసభ వద్ద పోలీస్ కాపలా

తిరువనంతపురం, అక్టోబరు 24

నేడుదయం కేరళ రాష్ట్ర శాసనసభ సమావేశం ప్రారంభం అయే సరికి శాసన సభ చుట్టూ, రాష్ట్ర సచివాలయం గేటువద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు.

శాసనసభ ప్రేక్షకుల గ్యాలరీలోకి ఎవ్వరినీ రానీయలేదు.

మార్క్సిస్టుల ప్రదర్శన

శాసనసభలో శ్రీ మజీద్ తీర్మానంపై చర్చ జరుగుతుండగా వేలు మంది మార్క్సిస్టులు రాష్ట్ర సచివాలయం గేటువద్ద ప్రదర్శన జరిపారు.

ప్రదర్శకులను పోలీసులు నిరోధించి వెనక్కు పంపించారు

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

కొచ్చిన్, అక్టోబరు 24

రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని పరిశీలించడానికి అక్టోబరు 26న తిరువనంతపురంలో కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ అత్యవసర సమావేశం జరుగుతుందని కె. పి. సి. సి. ప్రచార కార్యదర్శి శ్రీ కె. శంకరనారాయణ్ నేడిక్కడ చెప్పారు.

రేపు తిరువనంతపురంలో కేరళ తిరుగుబాటు కాంగ్రెసు అత్యవసర సమావేశంకూడ జరుగుతుంది.

ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకైవారంరోజులగడువు

గవర్నరుకు వామపక్ష పార్టీల నాయకుల విజ్ఞప్తి

తిరువనంతపురం, అక్టోబరు 24

కేరళలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలు పరిశీలించేందుకుఒక వారం రోజులు గడువు యివ్వవలసిందిగా నేడు గవర్నరును కలుసుకున్న నాయకుల పార్టీల నాయకులు కోరినట్లు మాజీ వ్యవసాయశాఖ మంత్రి, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ గోవిందన్ నాయర్ తెలిపు చేశారు.

గవర్నరు ఆహ్వానంపై తన సహచరులు శ్రీ టి. వి. థామస్‌తోపాటు గవర్నరును శ్రీ విశ్వనాథన్‌ను కలుసుకున్న నాయర్, నంబూద్రిపాద్ రాజీనామా తమకు ఆశ్చర్యం కలిగించిందని తెలియజేశారు.

శ్రీ నంబూద్రిపాద్ రాజీనామా చేయవలసిన పనిలేదని గవర్నరుకు మేము తెలియచేశాం. ఆయన పుండాలనుకున్నాం కాబట్టి, శ్రీ నంబూద్రిపాద్‌పై అవిశ్వాస తీర్మానాన్ని తీసుకురాలేదని గవర్నరుకు తెలియచేశాంఅని నాయర్ వెల్లడించారు.

గవర్నరును కమ్యూనిస్టుపార్టీ నాయకులతో పాటు ముస్లింలీగ్ నాయకులు శ్రీ మహమ్మద్ కోయా, శ్రీ కె. అవకదిడుకుట్టినాహా, ది. యస్. పి. నాయకులు శ్రీ కురూప్, శ్రీ శ్రీధరన్‌లు కలుసుకున్నారు. నలుగురు నాయకులు గవర్నరును కలుసుకుని పోయిన తరువాత ఆర్. యస్. పి. నాయకులు శ్రీ టి కె దివాకరన్, శ్రీ శ్రీకంఠన్ నాయర్‌లుకూడా గవర్నరును కలుసుకున్నారు.

కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ కె. కరుణాకరన్, కేరళ కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. యం. జార్జిలు కూడ గవర్నరును కలుసుకున్నారు.

తరువాత నాలుగుపార్టీల నాయకులు శ్రీ నాహా ఇంటికి కలుసుకొని సంప్రదింపులు జరిపారు. కమ్యూనిస్టు, ముస్లింలీగ్, ది. యస్. పి., ఆర్. ఎస్. పి. లకు శాసన సభలో 54 మంది సభ్యులు వున్నారు.

కాంగ్రెసుకు ముగ్గురు లెజిస్లేటర్ల రాజీనామా

అకాలిదళ్‌లో జేరేందుకు నిర్ణయం

చండీఘర్, అక్టోబర్ 24

పంజాబ్‌లో ఇద్దరు కాంగ్రెసు శాసన సభ్యులు, ఒక కాంగ్రెసు శాసన మండలి సభ్యుడు నేడు కాంగ్రెసు పార్టీకి రాజీనామా చేసి అకాలిదళ్‌లో చేరారు.

అకాలిదళ్‌లో చేరిన సభ్యులు శ్రీయుతులు త్రిలోచన్‌సింగ్ రియాస్సి (శాసన సభ్యుడు: కాంగ్రెసు శాసనసభాపార్టీ కార్యదర్శి), దిలీప్ సింగ్ (శాసన సభ్యుడు), రాజేంద్ర సింగ్ (శాసనమండలి సభ్యుడు: పంజాబ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కార్యదర్శి).

ఇద్దరు కాంగ్రెసు శాసన సభ్యులు వీరాయిందంతో పంజాబు శాసన సభలో కాంగ్రెసు బలం 33 నుంచి 31 కు తగ్గింది. స్పీకర్ మినహా అకాలిదళ్ బలం 53 కు పెరిగింది. శాసనసభ్యుల మొత్తం సంఖ్య 102.

కాంగ్రెసు నాలైనవారిని చేబట్టలేని కారణంగా కాంగ్రెసు ప్రభుత్వం నేటా దృక్పథంతో గత సంకుచిత దృక్పథంతో సాగుతున్న కారణంగా రాజీనామా చేస్తున్నామని మూగ్గురుకాంగ్రెసులెజిస్లేటర్లు తమ ప్రకటనలో తెలిపారు.

అకాలిదళ్‌లో చేరడానికి తాము, తన సహచరులు తీసుకున్న నిర్ణయాన్ని శాసన సభ స్పీకరుకు, సభా నాయకుడు శ్రీ గుర్నాం సింగ్‌కు లిఖితపూర్వకంగా తెలిపామని శ్రీ రియాస్సి వ్యక్తిగా విలేకరులతో అన్నారు.

శాసనసభలో ప్రస్తుతం పార్టీల బలాబలాలు ఇలా ఉన్నాయి. అకాలిదళ్ 53, కాంగ్రెసు 31, జనసంఘం 7, కమ్యూనిస్టుపార్టీ 4 మార్క్సిస్టుపార్టీ 2, యస్. యస్. పి 2, పి. యస్. పి 1. ఇండిపెండెంటు 1, ఖాళీగా ఉన్న స్థానం 1.

నంబూద్రిపాద్ ప్రకటన

తిరువనంతపురం, అక్టోబరు 24

రాజీనామా సమర్పిస్తూ శాసన సభను రద్దు చేయవలసిందిగా సిఫార్సు చేయలేదని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని శాసన ఏర్పాటు చేయటానికి వీలుగా శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

కమ్యూనిస్టు, ముస్లింలీగ్, ఆర్. ఎస్. పి. యస్ పి.లు ఏర్పాటుచేసే ప్రభుత్వాన్ని మార్క్సిస్టుపార్టీ బలపరుస్తుందా అని ప్రశ్నించగా ఈరోజు జరిగిన పరిణామాలను చూసి, ఎవరైనా ఒక అభిప్రాయానికి రావచ్చునని ముఖ్యమంత్రి తెలియజేశారు. మార్క్సిస్టుపార్టీ కేంద్రకమిటీ సమావేశానికి హాజరయ్యేందుకు రేపు కలకత్తా వెళుతున్నానని, అక్కడినుండి వచ్చిన తరువాత సమాధానం యివ్వగలనని అన్నారు.

1959 లో కేంద్రం ఏమనుకుంటే చేసిందో అంతకంటే ఈరోజు చేశారని పేర్కొన్నారు. 32 నెలల అనుభవం తరువాత. ఐక్యసంఘటన ఏర్పాటు సిద్ధాంతం విఫలమని అంగీకరిస్తారా అని ప్రశ్నించగా తాను అవిధంగా చెప్పలేనని ఆయన సమాధానమిచ్చారు.

ఐక్యసంఘటనంటే అనేక చిక్కులు, ఇబ్బందులు, పోరాటాలూవుంటాయనిఅన్నారు.

కేరళలోను, పూర్వపు తిరువాన్‌కూర్-కొచ్చిన్ రాష్ట్రంలోను ఐక్యసంఘటనం అనుభవం ఒకే మాదిరిగా వున్నదని శ్రీ నంబూద్రిపాద్ అన్నాడు. అస్థిరత్వానికి పరిస్థితులలో ప్రస్తుత పరిణామాలు ఒకవేళ మారతాయేమో, వచ్చేసారి ఐసూచా విస్తృత ప్రాతిపదికపై ఐక్యసంఘటనను ఏర్పాటు చేసుకవచ్చును.

ఇతర పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వ బాధ్యతలను చూస్తు, టూగా అని ప్రశ్నించగా, తాను ఆయుపంచ వనిని చేయలేనని శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంత వరకు బాధ్యతలను చూడవలసిందిగా గవర్నరు కోరినప్పుడు సాంప్రదాయం ప్రకారం మా తమే తాను అంగీకరిస్తున్నానని నిష్టూరంగా గవర్నరుకు తెలియచేశాను. కొత్త మంత్రివర్గం ఏర్పాటయ్యేవరకు గాని, లేక రాష్ట్రపతిపాలన విధించేంతవరకుగాని మేము అధికారంలో వుంటామని శ్రీ నంబూద్రిపాద్ వివరించారు.

కలకత్తాకు తాను వెళ్ళనప్పుడు కొత్త

మిగతా 2 వ పేజీలో

రమాదేవి ఆస్పత్రికి తరలింపు

హైదరాబాద్, అక్టోబరు 24

ప్రత్యేక తెలంగాణాను కోరుతూ గత ఆరు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష జరుపుతున్న తెలంగాణా విద్యార్థినుల కార్యవరణ సంఘ కన్వీనర్ కుమారి రమాదేవిని నేటి ఉదయం పోలీసులు నిరాహార దీక్ష స్థలం నుండి తీసుకెళ్ళి ఆస్పత్రిలో చేర్చారు.

ఆమె వయస్సు 16 సంవత్సరాలు. ఆమెకు నిన్న వళ్ళు నొప్పులు వచ్చి వాంతులు చేసుకోవటంతో ఆమె ఆరోగ్యం బాగా దెబ్బతిన్నదని ఆమె పరిస్థితి మరింత క్షీణిస్తుందేమోనన్న భయంతో ఆస్పత్రికి చేర్పించినట్లు చెప్పబడింది.

మార్క్సిస్టుల అవకాశవాదమే ఐక్యసంఘటనవిచ్ఛిత్తికికారణం

— శ్రీ డాంగే వ్యాఖ్య

గుజరాత్ జనతా పరిషత్ నాయకులు శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ వ్యాఖ్యానించారు.

బొంబాయి, అక్టోబర్ 24

కేరళలో ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేసింది మార్క్సిస్టు పార్టీయేనని ఆ పార్టీ అవకాశవాదం నిచస్థాయికి చేరుకున్నదని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగే నేడిక్కడ కేరళ ఘటనలపై వ్యాఖ్యానించారు.

కేరళలోని మార్క్సిస్టుపార్టీ అవకాశవాదం, అవినీతి, వారి విరుద్ధ ధోరణి కారణంగా నిరవధికంగా ఐక్యసంఘటన విచ్ఛిత్తికి కారణమైనదని ఆయన అన్నారు.

మార్క్సిస్టుపార్టీ నాయకులు వారి బూటకపు విప్లవ పిలుపులన్నింటిని పక్కనపెట్టి ఐక్యసంఘటన ముఖ్యంగా తయారుచేయాలి. తమ అవకాశవాదం ద్వారా బూర్జువా, భూస్వామ్య, అభివృద్ధి నిరోధకులకు సహాయపడుతున్నారు. ప్రజలపై దాడిచేస్తూ మార్క్సిస్టు నాయకులు ఐక్యసంఘటన ప్రత్యామ్నాయాన్ని కూల్చారాదని ఆయన తెలిపారు.

మార్క్సిస్టు పార్టీ ఎంతటి కష్టాలు వచ్చినా తన విధానాన్ని మార్చుకొని ఐక్యతా మార్గాన్ని అనుసరిస్తేనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

విచారకరమని కరుణానిధి వ్యాఖ్య

మద్రాసు, అక్టోబర్ 24

నేటి కేరళ శాసనసభలో జరిగిన ఓటింగుపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా, కేరళలో శ్రీ నంబూదిపాద్ మంత్రివర్గ పతనం విచారకరమని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి అన్నారు.

శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ వ్యాఖ్య

ఐక్యసంఘటన భాగస్వాములు తమలో తాము కొట్లాడుకొని, కాంగ్రెసుకు ప్రయోజనం చేకూర్చటం దురదృష్టకరమని మహారాష్ట్ర సంయుక్త సమితి నాయకులలో ఒకరయిన శ్రీ జి.ఎం. వెంగళరావు కూడ రిజిస్ట్రేషన్ నోటీసుపై సంతకం చేయుటలేదని తెలిసినది.

రిజిస్ట్రేషన్ నోటీసుపై శ్రీ సి. హెచ్. రామమూర్తిరెడ్డి, సుబ్బరాజు, యం. ఆర్. ఆప్పారావు, వంగల్లాయనాయుడు, యస్. రామచంద్రారెడ్డి, పి. వి. జి. రాజులు సంతకం చేయుటకు తెలియుచున్నది.

కాంగ్రెసు ముఖ్య తగవుల్లో నిండికేటు వర్గం ఓడిపోయినందని గ్రహించి, నిండికేటుకు వ్యతిరేకంగా పోటీచేసినవారు కూడ సమీకృతం అవుతున్నారు.

అంధ్ర ప్రదేశ్‌లో ఇందిరా గాంధీకి అభ్యుదయకుల మద్దతు

హైదరాబాద్, అక్టోబర్ 24

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్పకు అభ్యుదయ భావాలుగల సంఘాలు, వ్యక్తులు మద్దతు ప్రకటిస్తున్నారు.

కొత్త అధ్యక్షుని ఎన్నిక డిసెంబరు 31 వ తేదీ లోపు పూర్తి చేయవలసిందిగా రిజిస్ట్రేషన్ నోటీసులో నియమించారు.

మొత్తం 61 మంది ఎ. ఐ. సి. సి. సభ్యులలో నిండికేటును బలపరిచినవారు 7 గురు మాత్రమే వున్నారు.

శ్రీ నిజలింగప్ప గట్టిగా బలపరిచిన ముఖ్యులలో ఒకరయిన శ్రీ జగ్జీవన్ రామ్ కూడ రిజిస్ట్రేషన్ నోటీసుపై సంతకం చేయుటలేదని తెలిసినది.

రిజిస్ట్రేషన్ నోటీసుపై శ్రీ నిజలింగప్ప, ఎస్. నిజలింగయ్య, కె. బ్రహ్మానందరెడ్డి, ఎం. భక్తవత్సలం, ఎం. కాశీరెడ్డి, ఎం. వి. కృష్ణారెడ్డి, ఎం. ఎస్. సంజీవరెడ్డి, ఎం. ఎస్. సుబ్బులక్ష్మ

మొగ్గలోనే మతకల్లోలాల త్రుంచివేతకు గట్టిచర్యలు

పశ్చిమబెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసుప్రకటన

కలకత్తా, అక్టోబరు 23

రాష్ట్రంలో యేమతకల్లోలాన్నైనా మొగ్గలోనే త్రుంచి వేయడానికి గట్టిచర్యలు తీసుకుంటానని పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి జ్యోతిబాసు నేడిక్కడ అన్నారు.

హోంశాఖకు చెందిన ఉన్నతాధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ. పై విధంగా తెలిపాడు.

రాష్ట్రంలో మొక్కుబైనా మత సహనాన్ని దెబ్బతీసే సూచనలు యే మాత్రం కనిపించినా ఉదారంగా వ్యవహరించడం జరగదని శ్రీ బాసు అన్నట్లు ఒక పీయిర్ అధికారి తెలిపాడు.

అలాంటి సహనాన్ని మొగ్గలోనే త్రుంచి వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం విముఖతను ప్రదర్శించదలచలేదని అన్నారు.

పర్యావరణ కార్యకర్తలకు వినోబాభావే విజ్ఞప్తి

మత కల్లోలాలు జరిగిన ప్రాంతాలలో శాంతిని నెలకొల్పడానికి పర్యావరణ కార్యకర్తలు తమ శక్తిని వెచ్చించాలని పర్యావరణ నాయకుడు ఆచార్య వినోబాభావే రాజగిర్‌లో జరిగిన అఖిల భారత సర్వసేవా సంఘం వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశాడు.

దేశంలో వివిధ ప్రాంతాలలో ఇటీవల చెలరేగిన మత కల్లోలాలను ప్రస్తావిస్తూ మత సామరస్య సాధనకు కృషి చేయడం పర్యావరణ కార్యకర్తల కర్తవ్యం మాత్రమే కాదని, ప్రతిపౌరుని విధి అని ఆయన అన్నాడు.

కేంద్ర సహాయానికై శ్రీ హితేంద్రదేశాయ్ విజ్ఞప్తి

మతకల్లోలాలకు గురైన వారికి పునరావాసాన్ని కల్పించడంలో కేంద్రం 50 శాతం సహాయాన్ని అందజేయాలని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ నేడు కేంద్రానికి విజ్ఞప్తి చేశాడు.

ఆయన ఢిల్లీ నుంచి వేటి సాయంత్రం అహ్మదాబాద్ వచ్చారు.

ఈ సమస్యను ప్రకృతి సిద్ధమైన పైన శీర్షికతో సమానంగా చూడాలని ప్రధానిని కూడా కోరానని ఆయన అన్నాడు.

కాను ప్రధానిని, హోంమంత్రిని కలుసుకొని వస్తుత పరిస్థితి, సహాయక చర్యలు, ఆర్థిక గపార్‌ఖాన్ పర్యటనలతోసహా అనేక సమస్యలను చర్చించానని చెప్పాడు.

మత సామరస్యస్థాపనకు గపార్‌ఖాన్ చిత్త శుద్ధితో కూడిన యత్నాలు చేస్తున్నారని శ్రీ దేశాయ తెలిపాడు.

గుజరాత్‌లో కేంద్ర స్పెషల్ పోలీసు

మతకల్లోలాల సందర్భంగా గుజరాత్‌కు పంపిన కేంద్ర రిజర్వ్ పోలీసుదళాలు రాష్ట్రంలో పూర్తి గామాసూడు వరిస్థితులు నెలకొనేవరకు అక్కడే ఉంటాయి.

నేడిక్కడ గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్, కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ మధ్య జరిగిన సమావేశంలో పై విషయాన్ని అంగీకరించారు.

గుజరాత్‌కు కేంద్ర రిజర్వ్ పోలీసు మరికొంత కాలంపాటు ఉంచటం అవసరమని రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయమని, ఇందుకు శ్రీ చావన్ అంగీకరించారని గుజరాత్ ముఖ్యమంత్రి వ్యతికా విలేకరులతో అన్నాడు.

రాష్ట్రపతి బీహారు పర్యటన

పాట్నా, అక్టోబరు 24

బీహార్ రాష్ట్రంలో వర్యటించుటకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విమానంలో నేడు ఇక్కడికు వచ్చారు.

బీహారులో ఆయన రెండు రోజులపాటు పర్యటన జరుపుతారు. ఆయన వెంట శ్రీమతి వరస్వతీదేవిగిరి కూడా వున్నారు.

బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానందకనుంగో విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పారు. బీహార్ అసెంబ్లీ స్పీకరు శ్రీ ఆర్. యన్. మండల్, బీహారు కాంగ్రెసు అధ్యక్షులు ఆనంతప్రసాద్‌శర్మ కూడా ఆయనకు స్వాగతం వలికారు.

బొంబాయిలో ప్రధానికి స్వాగత వివ్వహానికి సన్నాహాలు

బొంబాయి అక్టోబరు 23

ప్రవాసి ఇండియా గాంధీ శతవారంనాడు బొంబాయి విచ్చేసే సందర్భంలో లాభ అనౌదేర్లు, టాక్సీవాళ్లు, కాంగ్రెసు కార్యకర్తలు విమానాశ్రయంలో ఆమెకు తుమ స్వాగతం చెబుతారు.

300 టాక్సీలు, 100 లారీలతో ఊరేగింపుగా విమానాశ్రయంనుంచి వెళ్ళి ఆమెకు స్వాగతం చెబుతారు. రాజభవన్‌కు వెళ్ళే ముందు వారి నుద్దేశించి ప్రధాని ఉపన్యసిస్తారు.

బొంబాయి మోటారు రవాణా ఆపరేటర్ల ఫెడరేషన్, బొంబాయి మోటారు రవాణా సహకార సంఘం, ఆదర్శటాక్సీ వినారల సహకార సంఘం ఈ ఊరేగింపులో పాల్గొంటాయి.

భారీ వర్షాలవల్ల తమిళనాడులో 10 మంది మృతి

85 వేల ఎకరాల పంటకు ప్రమాదం

మద్రాసు, అక్టోబరు 23

మద్రాసుతోసహా తమిళనాడులో వివిధ ప్రాంతాల్లో గత నాలుగురోజులనుండి తుపు స్తున్న భారీ వర్షాలవల్ల పదిమంది ప్రాణాలు కోల్పోయారు.

వీరిలో నలుగురు వ్యక్తులు విద్యుద్ఘాతం వల్ల మరణించారు.

మద్రాసులోని కార్మిక వాడల్లో వర్షపునీరు ప్రవేశించడంతో 21,000 మంది నిర్వాసితులయ్యారు.

చెంగల్పట్టు జిల్లాలోని మధురాంతకం చెరువు మద్రాసు రాష్ట్రంలోకెల్లా పెద్దది. ఇటీవల రాష్ట్రంలోని వర్షాభావ పరిస్థితివలన పూర్తిగా ఎండిపోయింది. కాని గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలవల్ల చెరువుపొంగిపొర్లి, గతరాత్రినుండి కట్టలపై నీరు ప్రవహిస్తోంది. ఒకట్రెండు కుటీరాలు పూర్తిగా చెరువులోకి వట్టణంలో ఇద్దరు చొప్పున, ఒక దానిక మంది మునిగిపోయారు. మరి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గత 24 గంటలుగా వట్టణంలో సగటున 20 సెంటీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో ఇంకా కుండపోతగా వర్షం కురుస్తూనేవుంది.

85 వేల ఎకరాల పంటకు ప్రమాదం

తంజావూరు జిల్లాలో దాదాపు 88,000 ఎకరాల వంట కొద్ది కాలంలో చేతికి రానున్నది. కాని వర్షాలవల్ల పూర్తిగా మునిగిపోయాయి. అయితే ఒకసేయి ఎకరాల వంట మాత్రం చేతికి వచ్చింది. ముంజేతి వర్షాలు లేక ఆగస్టు మొదటి వారంలో కాని నాట్లు పూర్తి కాలేదు. ఈ ప్రాంతంలోని రెండు లక్షల ఎకరాలలో 80 వేల ఎకరాలకు సైగా కొచ్చుదిగుబడి యిచ్చే స్వర్ణికాలవంగడాలు వాడుక. ఈ వంట నూర్చిడి తుషారం యింది. పండిన వంట పోలాలో మునిచోవటంతో రైతులు తీవ్రంగా ఆశాభంగం పొందారు.

జానపదనృత్యం

కాంగ్రెసుపార్టీ చేస్తున్న ఘనకార్యాలను గురించి, యస్. కె. పాటిల్ నిజలింగప్పలు, బాద్వాఖాన్‌కు వివరించారు. — వార్త

By Agreement With Sankar's weekly

సోవియట్ - చైనా చర్చల్లో పురోగతి

మాస్కో, అక్టోబరు 24

పెకింగ్‌లో జరుగుతున్న చైనా - సోవియట్ చర్చలు ఆశాజనకంగా వున్నాయని ఉన్నతాధికార సోవియట్ వర్గాలు నేడిక్కడ తెలిపాయి.

గత సోమవారం ప్రారంభమైన తర్వుల్లో తొలి రెండు రోజులు ఎటెండా నిర్ణయానికి వరిపోయాయి.

ఎజెండాలోనే ప్రతిష్టంభన రావచ్చునని భయవడ్డామని, కానిఅలాంటిదేమీ జరుగలేదన్నారు. ఇది దేశాల ప్రధాన సమస్యలను వరిష్కరించే విధానాలను ప్రభుత్వాలు తర్కానికి తీసుకోవాలని అంగీకారం తుదిరి ఆవిషయమై తర్వులు జరుగుతున్నాయని ఆ వర్గాలు తెలిపాయి.

ఎజెండాలో మరే సమస్యలను పెట్టినట్లు లేదన్నాయి. వరిష్కరించే విధానాలపైనుండగా తర్వులు జరిపాలన్న తమ వైఖరిలను ఇరుదేశాల ప్రతినిధి వర్గాలు నొక్కిచెప్పాయి.

వరిష్కరించే సమస్యలోనే వివర్యం కాదని చైనావిశ్వాయించుకున్నట్లు చైనా ప్రతినిధి వర్గ ప్రకటనం తీసుకుంటే కనిపిస్తున్నదని ఆ వర్గాలు తెలిపాయి.

చైనాతో అనిశ్చితంగావున్న సమస్య లన్నిటిని, అన్నిటికన్నా ముందు వరిష్కరించే సమస్యను వరిష్కరించుకోవాలని, ఉభయ దేశాలమధ్య కాంతి నెలకొంటుందన్న శోభియట్ వైఖరిని ఆ వర్గాలు పునరుద్ఘాటించాయి

ఎంతకాలం ఈ తర్వులు కొనసాగుతాయో చెప్పడం సాధ్యం కాదని తెలిపారు.

ఐక్యసంఘటన మృతికి మార్క్సిస్టులదే బాధ్యత

ముస్లింలీగ్ నాయకులు మహమ్మద్ కోయా ప్రతిపాదన

తిరువనంతపురం, అక్టోబరు 24

కేరళ ఐక్యసంఘటన ఆకాల మరణానికి గురయితే దానికి పూర్తి బాధ్యత మార్క్సిస్టులదే ఆవుతుందని ముస్లింలీగ్ నాయకుడు మహమ్మద్‌కోయా నేడు రాష్ట్ర శాసనసభలో స్పష్టంచేశారు.

మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపై మూడోరోజు చర్చ జరుగుతున్న తర్వులో శ్రీ కోయా పాల్గొంటూ, ఐక్య సంఘటనను రక్షించడంకంటే శ్రీ నంబూద్రిపాద్‌కు తమ పార్టీ పొలిట్‌బ్యూరో ప్రతిష్టను కాపాడుకోవడం ప్రధానంగా కనిపిస్తున్నదని విమర్శించారు.

ఈ మధ్యకు లేకపోతే ముస్లింలీగ్ సభ్యుడు పెద్దనలభ్యలో శాసనసభకు ఎన్నిక కాలేకపోయేవారని నంబూద్రిపాద్ చేసిన విమర్శను గురించి కోయా ప్రస్తావించి. ముస్లింలీగ్ మద్దతు లేకపోతే మందార్ ప్రాంతంలో మార్క్సిస్టులకు ఎన్ని సీట్లు వస్తాయో ఒకసారి ఆలోచించుకోవలసిందిగా కోరారు.

బోదర పార్టీల నాయకులను ఆప్రతిష్ట పాల్జేయడానికే మార్క్సిస్టులు వైఖరి. ఐక్య సంఘటనలో చిచ్చు రగలటానికి ప్రధాన కారణమని కోయా తెలిపాడు.

ఆర్. ఎస్. పి. నాయకుడు శ్రీ టి. కె. దివాకరన్ మాట్లాడుతూ చర్చ ఆనంతరం ఓటింగును తీసుకునే తీర్మానాన్ని ఆయినా ముఖ్యమంత్రి అభిజ్ఞాన తీర్మానంగా తీసుకోవాలని చెప్పాడు.

నంబూద్రిపాద్ తూర్పు జర్మనీ వెళ్ళి ఉంటే, మార్క్సిస్టు పార్టీకి 'తెలివిగల నాయకత్వం కొరవడిందనీ, తత్ఫలితంగా వరిస్థితి మరింత విషమించిందని అన్నాడు.

దివాకరన్ ప్రసంగాన్ని రెవిన్యూ మంత్రి శ్రీమతి గౌరి ఆక్షేపణలోగా, ఆర్.యస్.పి. నాయకుడు ఆమెను సవాలు చేస్తూ 'ధనపై కూడా మార్క్సిస్టులు దర్యాప్తు జరిపించవచ్చునని' అన్నాడు.

ఢిల్లీ ఎగ్రిమెంట్‌పై ఏదో ఒకనాడు ఆడుగవతకాన్ని ఆవిష్కరిస్తానన్న నంబూద్రిపాద్ యిప్పుడు చేజేతులా ఐక్య సంఘటన కుత్తుక నులిమి వంపుతున్నారని విమర్శించుతూ "ముఖ్యమంత్రి రాజీనామా మృతిపాయడైనానని" తిరుగుబాటు కాంగ్రెసు నాయకుడు శ్రీ ఆర్. శంకర్ తెలిపాడు.

నంబూద్రిపాద్ స్వదేశం చేరకముందే ఆయన ఏమి చేస్తారో మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో నిర్ణయించినదని ఆన్నాడు.

నామినేటెడ్ సభ్యుడు శ్రీ థాయిన్ ఈరోజు తర్వును ప్రారంభిస్తూ, ఏ ఓటు నయినా అభిజ్ఞాన తీర్మానంగా ముఖ్యమంత్రి పరిగణించవచ్చని కోరాడు.

విదేశాలకు శ్రీ భగత్ ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టోబరు 24

కేంద్ర విదేశ వాణిజ్య, పరవరాల శాఖ మంత్రి శ్రీ వి. ఆర్. భగత్ విదేశాలలో తిరువది రోజుల వర్యటనకై ఈ రోజుఢిల్లీ నుండి బయలుదేరి వెళ్ళారు.

టీచర్ల సమ్మె

(1వ పేజీ తరువాయి)

రాజనారాయణ తెలిపారు.

ఇప్పటి వరకు ఉపాధ్యాయుల తమ్మిడి డిమాండ్ల సాధనకు ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి సంయుక్త కార్యాచరణలో పాల్గొంటూ వచ్చారు. ఇప్పుడు తంపెట్టిన ప్రత్యేక కార్యాచరణ కొఠారి కమిషన్ సెమికార్ స్కేళ్ళను తక్షణమే అమలు జరిపించుకోవడానికి మాత్రమే.

1966 డిసెంబరులో రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యాన జరిగిన సెమినార్‌లోవరిశీలించిన కొఠారిస్కేళ్ళను యెంత అందోళన గావించినప్పటికీ అమలు జరుపలేదు. ప్రభుత్వం ఇచ్చిన హామీ హామీగానే ఉండిపోయిందని స్టేట్ టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ యం. రంగకృష్ణారెడ్డి తెలిపాడు.

ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవడం మినహా మరేమీ మార్గం లేదని ఆయన ప్రకటించారు.

ఈ విషయంలో చేసిన ప్రయత్నాలన్నీ వైఫల్యం చెందిన ఆనంతరం సమ్మె నిర్ణయాన్ని తీసుకొనడం జరిగిందని స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రకన కార్యదర్శి శ్రీ వి. రామబ్రహ్మం, తెలంగాణా ఎయిడెడ్, వ్రైవేటు పారశాల టీచర్స్, గిర్జాబద్ధుడు శ్రీ కె.వి. అయ్యర్‌లు ఒకప్రకటనలో తెలిపారు.

విద్యామంత్రి ఆస్థికమంత్రిని విసిగించుకొని వచ్చినామని, అయితేనేంతృప్తికర సమాధానం రాలేదని తెలియజేశారు.

వరిస్థితి తీవ్రతను గ్రహించి. తక్షణమే పూర్తిచ్చిందించిన వేతన స్కేళ్ళను ప్రకటించి సమ్మె వరిస్థితిని చొంగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చండీఘర్ సమస్యపై చావన్ చర్చలు

పంజాబ్ - హర్యానా వాయకులతో

న్యూఢిల్లీ, అక్టోబరు 24

చండీఘర్ భవితవ్యంపై పంజాబ్, హర్యానా నాయకులతో హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు సంభాషణలు ప్రారంభించారు.

చండీఘర్ తమ రాష్ట్రానికి చెందాలంటే తమ రాష్ట్రానికి చెందాలని అభిప్రాయాలను హోం మంత్రి ముందుంచిన నాయకులో చండీఘర్ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీమానీ జైల్‌సింగ్, హర్యానా హోంమంత్రి శ్రీ ఎన్. గుండూ ఈ చర్చల్లో పాల్గొన్నాడు. చండీఘర్ ఎందుకు చెందాలని వాదు చెప్పాడు. ఈ విషయమై తీసుకొనే నిర్ణయం హర్యానా, పంజాబ్ రాష్ట్రాల మధ్య సుహృద్భావాన సంబంధాలు నెలకొనేందుకు దాని తీయాలని వాదు అంగీకరించాడు.

షా కమిషన్ నిపారసును అమలుజరిపి చండీఘర్‌ను హర్యానాకో కలపాలని శ్రీ భగవత్ దయాళ్‌శర్మ హోంమంత్రికి చెప్పాడు. రాష్ట్రం ఏర్పాటు సందర్భంలో కొందరు కేంద్ర నాయకులు చండీఘర్ హర్యానాను వస్తుందని హామీ యిచ్చారని ఆ హామీని నెరవేర్చాలని ఆయన చెప్పాడు. షా కమిషన్ చేసిన నిర్దిష్టమైన సిపారసులకు కేంద్రం ఇప్పుకు రాకపోయి మెజారిటీ తగిలిందడం అన్యాయం, అవ సభ్యం అని శ్రీ శర్మ చెప్పాడు.

జగ్‌జీవన్‌రాంతో మరో ప్రతినిధివర్గం చర్చలు

పార్లమెంటు సభ్యులు, కాసనసభ్యులు, జిల్లా ఎసిషన్ అధ్యక్షులు తదితరులు మొత్తం 150 మందితో కూడిన మరో ప్రతినిధివర్గం ఆహార మంత్రి శ్రీ జగజీవన్‌రాంను కలుసుకొని చండీఘర్‌ను హర్యానాలో చేర్చాలని తెలిపారు. చండీఘర్ చండాట్‌కు వెళ్ళినట్లయితే హర్యానాలో కాంగ్రెసుపార్టీ తుడిచిపెట్టుకు పోతుందని వారు హెచ్చరించాడు.

హర్యానా ప్రముఖులకు వ్యతిరేకమైన చర్య ఏదీ కేంద్రం తీసుకోదని శ్రీ జగజీవన్‌రాం వారికి చెప్పినట్లు తెలియవచ్చింది. వత్తిడికి లొంగిగాని, కాంగ్రెసు ఐఎన్ఎ నదే విధంగా కేంద్రం నిర్ణయమేదీ తీసుకోబోదన్నారు.

తదుపరి ఆ ప్రతినిధివర్గం పార్లమెంటు కార్యాలయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని తమ వాదనను వినిపించింది.

తులారాం ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుపడిన "సైంధవులు"

(విశాలాంధ్ర విలేకరి)

వరంగల్, అక్టోబరు 22

తెలంగాణాలో నీటి పారుదల ప్రాజెక్టులు అవలే తక్కువ. కొత్త ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేవట్టకంలో' కాంగ్రెస్ పాలకులు తీరని అశ్రద్ధ చేశారు.

కాగా ఇదివరకే ఉన్న చిన్న చిన్న ప్రాజెక్టులను మరమ్మతులు చేయడంలో కాంగ్రెస్ పాలకులు ఎంత అలక్ష్యం చేస్తున్నారో, అందునా వేడు ప్రత్యేక ప్రాంతమంటూ కొంతదిన్యంగా సాగుచేసి ప్రారంభమవుతుంది. కాకతీయుల నాటి నున్నుం కట్టులపై మిగిలినవంతా చెప్పుకోదగినది నిలిచి వుంది

కాని చెన్నారెడ్డిగారి మాట సీటిమాటగానే అయిపోయింది. ఆ తర్వాత వారికి విషయం జ్ఞప్తిలోనే లేదు. ఆ వైపు ఏమయిందో ఆలోచించలేదు. తెలంగాణా ప్రజాసమితి వారి "ప్రేమ" వాయి అధికారంలో ఉండగా ఇంత చక్కగా చెల్లిదైంది.

శ్రీ చెన్నారెడ్డిగారు తమ్మ వాగ్దానాడ చేస్తే వాటి మాసుగారు, నేడు వ్రత్యేక తెలంగాణా వాద ప్రముఖులు ఆనాడు ఉప ముఖ్య మంత్రి హోదాలో ఉన్నవారు ఆయిన శ్రీకొండావెంకటరంగారెడ్డిగారు కూర్యహస్తాలు చూపించారు. "ఈ ప్రాంతమంతా పెద్ద అడవి. ఆ దుచేత ఈ ప్రాజెక్టు నిర్మాణం అనవసరం" అని వాదు వ్రాసి పారవేశారు.

నేలవి ఎకరాలు సాగుకు లాయక్తైన భూమి ఈ ప్రాజెక్టు క్రింద ఉంటే తాత్కాలికంగా నామమాత్రపు చిట్టడవి ఉండే దీనిని పెద్ద ఆడవిగా చిత్రించి ఈ ప్రాంతపు సాగుదార్లకు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు తీరని అపకారం అన్యాయం ఈ విధంగా చేశారు.

ఈనెల 18 వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు వరిశీలించిన ఈ తులారాం ప్రాజెక్టు చూసి, కాకతీయుల నాటి యీ కట్టడంలో ఒక్క గండి తవ్వితే మిగిలినదంతా చెక్కు చెదరకుండా ఉండటంచూసి ఆ చెరువు పొందడమేగాక, ప్రాజెక్టు పునర్నిర్మాణానికి ప్రభుత్వం తక్షణం పూనుకోకపోవడం శంతవ్యంకాని నేరమని విమర్శించారు. ప్రాజెక్టు ప్రాంతంలో ఆడవి విదువనూలమైన వని అని, యీ ప్రాంతాన్నంతటా సేద్యానికి వీలుకలుగచేయడానికి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నంబూద్రిపాద్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

మంత్రివర్గం ఏర్పడినా, లేక రాష్ట్రపతిపాలన విధించినా ఎటువంటి ఇబ్బంది వుండదని ఆయన తెలియచేశాడు. తాను లేనప్పుడు మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా మరొక పార్టీని ఆహ్వానించవచ్చునని లేకపోతే రాష్ట్రపతి పాలన విధించవలసిందిగా సిపార్సు చేయవచ్చునని అన్నాడు.

ప్రశ్న: తీర్మానంపై ఓటమిని అవిశ్వాస తీర్మానంగా భావించవద్దని ఆర్. ఎస్. పి. నాయకుడు శ్రీ టి. కె. దివాకరన్ విజ్ఞప్తి చేసినప్పటికి మీరెందుకు రాజీనామా చేశారు?

జవాబు: శ్రీ దివాకరన్‌ను మినహాయించి నాలుగు పార్టీలలో మిగిలినవాడు నేను రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రశ్న: శాసనసభ ఆమోదించిన తీర్మానాన్ని మీరు అమలుజరుస్తారా?

జవాబు: మీరు ఆశించవచ్చును. తీర్మానాన్ని అమలుజరిచేందుకు ఎవరు రాజీనామా చేశారు?

ప్రశ్న: వశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై మీ మంత్రివర్గం వతనం ప్రభావం ఎలా వుంటుంది?

జవాబు: నిర్దిష్టంగా నేనేమీ చెవ్పలేను. ఈ సంపదనలతో ప్రమేయం లేకుండానే అక్కడ ప్రస్తుతం కూడ కొన్ని ఇబ్బందులున్నాయని మీకు తెలుసు. అయితే ఇక్కడ పరిణామాలు వాటిపై ఎంతవరకు వని చేస్తాయో నేవిప్పుడేమీ చెవ్పలేను.

ప్రశ్న: ఈ రోజు మీ వుట్టినరోజు కొంతమంది శాసనసభలో ఈ విషయాన్ని ప్రస్తావించారే?

జవాబు: ఈ విషయాన్ని నేను మొదటి సారిగా వింటున్నాను. మామూలుగా నా భార్య నా వుట్టినరోజు గురించి గుర్తుచేస్తుంది. అయితే యీరోజు ఉదయం ఆమె ఆ విధంగా చెయ్యలేదు. (నవ్వులు.)

గాంధీశత జయంత్యుత్సవాలు

హైదరాబాద్, అక్టోబరు 24

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన గాంధీ శత జయంత్యుత్సవాలు కో-ఆపరేటివ్ యూనియన్ హాలులో అక్టోబరు 26న జరుగుతాయి.

భారత ప్రభుత్వ మాజీ ఆర్థిక సలహాదారుడైన శ్రీ గ్యానవన్ ఈ ఉత్సవానికి అధ్యక్షత వహిస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రష్యన్ భాష ఆచార్య జుబ్ర ప్రొఫెసర్ వి. వి. బుర్తె, ప్రొఫెసర్ గౌరమ్ మాథుర్, ప్రొఫెసర్ శేషాద్రి యల్.యన్. గుప్తా, శ్రీమతి రాజ్యలక్ష్మి, రామచంద్రారెడ్డి, శ్రీ మొహిత్‌సేన్, శ్రీ ఏ.వి. రామారావు ఈ ఉత్సవానికి హాజరవుతారు.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

మీకు కావలసిన
అన్ని సోవియట్ ప్రచురణలకు

మా రూములను సందర్శించండి

నవలలు, చిన్నకథలు, మార్క్సిస్టు - లెనినిస్టు సారస్వత గ్రంథములు, చిన్నపిల్లల పుస్తకాలు, సామాన్య శాస్త్రంపై పుస్తకాలు, పైన్సు, టెక్నాలజీలపై టెక్స్‌బుక్స్ మరియు అనేక ఇతర గ్రంథములు లభించును.

పుస్తకములు ఇంగ్లీషులోమ మరియు తెలుగులోనూ అన్ని ఇతర భారతీయ భాషలలోను లభించును.

ఆకర్షణీయముగా తయారు చేయబడినవి.

తక్కువ ధర.

లెనిన్ శత జయంతి ఉత్సవముల సందర్భంగా సోవియట్ ప్రచురణలు అన్నీ

ప్రత్యేక తగ్గింపు ధరలకు లభించును.

ఈ సదవకాశాన్ని జారవిడవకండి

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, ఏలూరురోడ్ సెంటర్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైద్రాబాద్.

వరంగల్‌లో 5 వేలమంది బంజారు సాగుదార్ల ప్రదర్శన

వరంగల్, అక్టోబర్ 24

బంజారులు పైగా బంజారు సాగుదార్లు తమ్ము ఎక్కడ ప్రదర్శన చేశాడు.

ప్రదర్శన హనుమకొండలోని మెయిన్ స్టాండ్ ఆలయం వద్ద నుండి మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయింది. ప్రదర్శకులు వట్టణపుర వీధులగుండా ఊరేగింపు ప్రదర్శన చేసుకుంటూ జిల్లా కలెక్టరు కార్యాలయానికి చేరుకున్నాడు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సాగుదార్లు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శనకు జిల్లా కమ్యూనిస్టు నమితి, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు నాయకత్వంవహించారు. ప్రసంగికులు ఎర్రజెండాలను, బ్యానర్లను ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శనకు ముందు శ్రీ మహబూబ్ ఆధ్వర్యతన వెయ్యిస్తంభాల దేవాలయంవద్ద బహిరంగసభ జరిగింది. బంజారు ఉద్యమంపై శ్రీయుతులు కె. గోపాలరావు, ఎన్. మోహనరావు, యల్. వెంకట్‌రామయ్య, యం. వెంకటమల్లు, తెన్నేటి రఘుయ్య, గంధ మల్లయ్య, రామచంద్ర వ్రభృతులు ప్రసంగించారు.

ప్రదర్శనకు అనంతరం కలెక్టర్ బంగారుపై ఎడుగా వున్న అర్జుకాలేజి ఆడిటోరియం వద్ద బహిరంగసభజరిగింది. సభకు శ్రీయుత్ వెంకట్‌రామయ్య అధ్యక్షత వహించారు. బంజారు సాగుదార్లకు వట్టాలివ్వాలి, తరితరమైన వినతాలను ప్రదర్శనులు చేశారు. వట్టణ పురవీధులగుండా 3 గంటల వాటు సాగిన ప్రదర్శన పుర ప్రజలను దాగా ఆకర్షించింది.

కె. సముద్రం పోలీసు కానిస్టేబుల్ అత్యాచారాలు

కె. సముద్రం పోలీసు కానిస్టేబుల్, నైనం పారెస్టు సాగుదార్లపై అక్టోబర్ 23వ తేదీన వట్టవిధుర్దమైన, ద్వేష పూరితమైన వర్యడి తీసుకున్నాడు.

ఇంగుర్తి పారెస్టు రేంజరు శ్రీ ఎల్లా దని హెచ్చరించాడు.

హర్యానా ప్రయోజనాలకు వ్యతిరేకమైన వర్య ఏదీ కేంద్రం తీసుకోదని శ్రీ జగజీవన్‌రాం వారికి చెప్పినట్లు తెలియవచ్చింది. వత్తిడికి లొంగిగాని, కాంగ్రెసు ఐఎన్ఎ నదే విధంగా కేంద్రం నిర్ణయమేదీ తీసుకోబోదన్నారు.

తదుపరి ఆ ప్రతినిధివర్గం పార్లమెంటు కార్యాలయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని తమ వాదనను వినిపించింది.

జాతీయ బ్యాంకుల్లో మెడ్యూలు కులాలకు ఇతోధిక సౌకర్యాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 24

జాతీయం బన బ్యాంకులలో గుమస్తాల, నబార్డినేటు కాడరు ఉద్యోగాలకు నేరుగా రిక్రూట్ చేసుకొనే విషయంలో షెడ్యూలు కులాల, జాతుల రిజర్వేషన్ భాగాలను భర్తీ చేయడానికి సంబంధించిన నిబంధనలను త్వరలోనే అమలుజరపాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ జాతీయబన్ బ్యాంకులు అధికారులను కోరింది.

జాతీయంబన 14 బ్యాంకులలో షెడ్యూలు కులాల, జాతుల చెందిన వాడు యెంత శాతం ఉన్నారో నివేదికను మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమైంది.

8 మంది పొలిట్‌బ్యూరో సభ్యులలో 5 మంది హాజరైనారు. నిన్న సాయంత్రం గంటపాటు జరిగిన తదుపరి సమావేశం నేటోకూడా యాయిదా వడింది.

పొలిట్‌బ్యూరో సమావేశం అనంతరం పార్టీ కేంద్రకమిటీ ఐదు రోజులపాటు సమావేశం ప్రారంభమౌతుంది.

కేంద్రకమిటీ సమావేశానికి హాజరయేందుకు కేరళ ముఖ్యమంత్రి శ్రీనంబూద్రిపాద్ 25వ తేదీకల్ల యిక్కడికి రావచ్చునని భావించబడుతున్నది.

కాంగ్రెస్‌లో ఘర్షణ నివారణకు కృషి

కొనసాగిస్తానని రైల్వే మంత్రి

పాట్నా, అక్టోబరు 24

కాంగ్రెస్‌పార్టీలోని పార్టీ నిర్మాణ, పరిపాలన విభాగాలమధ్య ఘర్షణను నివారించడానికి తన ప్రయత్నాలను కొనసాగిస్తానని రైల్వేమంత్రి డాక్టర్ రాంసుభగ్ సింగ్ నేడిక్కడ చెప్పాడు.

రిక్తీసుండి రాగానే ఇక్కడ విమానాశ్రయంలో ఆయన వత్రికలవారితో మాట్లాడుతూ, నవంబరు 1వ తేదీన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ముందుగా తాను తిరిగి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుంటానని తెలిపాడు.

నాందేడ్‌నుండి అహమ్మదాబాద్‌వరకు అనేక మహాశ్రమైన, కిష్ట సమస్యలు దేశాన్ని ఎదుర్కొంటున్నాయన్నాడు. ఆర్థిక విషయాలపై తమ శ్రమను నాయకులు వినియోగిస్తే ఈ సమస్యలు నరిష్కారం కాబోవని చెప్పాడు.

శ్రీ రాం సుభగ్‌సింగ్ విమానాశ్రయం నుండి వ్రదేశ్ కాంగ్రెస్ నాయకులు శ్రీ ఎం.పి.సిన్హాలోకలిసిముజఫర్‌పూర్ వెళ్ళారు.

ఇంటి నగరాలలో ఐ.రా.సం. వార్షికోత్సవం

హైదరాబాద్, అక్టోబరు 24

ఐక్యరాజ్య సమితి 24 వ వార్షికోత్సవాన్ని ఇంటినగరాల్లో నేడు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థల, భవనాలపై ప్రాముఖ్యంగా ఐక్యరాజ్య సమితి పతాకాన్ని ఎగురవేశారు. విద్యా సంస్థలలో సభలు, సమావేశాలు కూడ జరిగాయి.

కాలిసూచ ప్రభుత్వ హైస్కూలులో, హైదరాబాద్ విద్యా శాఖ డి. ఇ. ఒ. శ్రీ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఐక్యరాజ్యసమితి జనరల్ సె

కడిమో

ఆదివారం అక్టోబరు 26
శక 1891 ★ కార్తీక 4

అజీత్‌సింగ్‌నగర్ దయనీయస్థితి

పట్టణ అభివృద్ధి సమితి మున్సిపల్ కౌన్సిలర్ల బృందం సందర్శన

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, అక్టోబరు 22

10 వేల మందికిపైగా జనాభా కలిగిన విజయవాడలోని అజిత్‌సింగ్‌నగర్ మున్సిపాలిటీని వెంటనే కాని, అంధ్ర సిమెంట్ కంపెనీ లేదంటే కాని, అచ్చెంపేటనగర్ రాయలీగోస్వర రావుపేటలున్న 19 వ వార్డు స్థితిగతులనీసి సౌకర్యాలైనా లేక ఆరోగ్య పూరిత వాతావరణంలో మహోహోరంగా ఉన్నాయి.

రెండు చినుకులు వర్షం పడితే చాలు ఇక్కడి ప్రజల జీవన పరిస్థితి దయనీయంగా తయారౌతుంది గట్టిగా వర్షాలుపడితే చెప్పనక్కర లేదు. ఈ నెలలో భారీ వర్షాలు వస్తే వెంటనే ఈ వార్డు ప్రజలు అనేక విధాలుగా కష్టాల్ని విజయవాడ మున్సిపాలిటీ వచ్చిన అభివృద్ధి సమితికి దాదిన 18 మంది కౌన్సిలర్లు స్వయంగా వచ్చి చూసారు. అజిత్ నగర్‌లోని యువజన సంఘం ఆధ్వర్యాన ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

స్థానిక ప్రజలు కౌన్సిలర్ల బృందానికి తమ సమస్యలన్నిటిని వివరించారు.

కాలవ ఒడ్డున వి. డబ్ల్యు. డి. స్థలంలో ఉన్న పేద కార్మికులను ఖాళీచేయించి వారికి ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. కాలు రామని వారు విముఖత చూపగా అప్పటి ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసారు. 62 సార్వత్రిక ఎన్నికలకు పూర్వం ఒక్కటో రెండో రోడ్లపై తారు రబ్బిష్‌లు మళ్ళీ ఏమీ జరగలేదు. ఆరబ్రిష్ వర్షాలకు ఏనాడో కొట్టుకు పోయింది. మిగిలిన ప్రాంతాలకు అసలు రోడ్లులేవు. కొద్దిపాటి వర్షంపడితే రోడ్లలోకి బురదలో కూరుపోయి ప్రజలు బాధలు ప్రజలు పడల్సిందే అని వర్ణనాతీతం.

ఆర్యూల్లో మూడువందలమంది విద్యార్థులు.

ఇక్కడనుండి రెండు మూడు మైళ్ళ దూరం గాంధీనగరంలోనున్న హైస్కూలు ఎక్కాలేని ఇక్కడ చెప్పుకుంది వరకు విద్యార్థులున్నారు.

ఈ జాని కంపరికి కరిసి కొనాలిని మూడో నాలుగో ఉన్నాయి.

కొన్ని ప్రాంతాలనాతు నీళ్ళ కోసం అరిమైళ్ళ దైగా నడిచివెళ్ళాల్సి వస్తోంది.

ఈ ప్రాంతంలో రెండు మూడు మస్లిక్ పాయింటాలు 10 ఏళ్ళనాడు నిర్మించినవి కనిపెట్టలేకపోయినని ఉన్నాయి. వాటిలైనా రోజూరీ పారిశుధ్యపు ఏర్పాట్లులేవు అందువల్ల ప్రజలు భారీ ప్రదేశాల్లో ఇండు విమిత్తమై వాడటం అంటుకోగాలు వ్రబలే ప్రమాదాలు ఏర్పడటం జరుగుతోంది.

అజిత్‌నగర్‌లు ముగ్గురేటి వరద కన్నిం చేయుట మూడు వైపులా కరకట్టలు ఒక వ్రక్కా లైలు కట్ట విర్మించాడు. ఇక ఇక్కడి వాకరం నీరు. వర్షాకాలం, కాలువలు లేనందున ఎక్కడికిపెళ్ళాలో తెలియక వేటలను మరింత చిత్రవిచిత్రంగా ఉన్నాయి.

2½ సంవత్సరాల్లోగా పూర్తి

నిమెంటుకంపెని లేఖనాంలో వెయ్యి మంది జనాభా, ఆమోద్యానగర్‌లో వెయ్యి పైగా జనాభా, రాయలింగేశ్వరపేటలో కొన్ని వందలమంది ప్రజలు ప్రతిరోజూ బురదలో దూరం గాంధీనగరంలోనున్న హైస్కూలు ఎక్కాలేని ఇక్కడ చెప్పుకుంది వరకు విద్యార్థులున్నారు.

ఈ జాని కంపరికి కరిసి కొనాలిని మూడో నాలుగో ఉన్నాయి.

కొన్ని ప్రాంతాలనాతు నీళ్ళ కోసం అరిమైళ్ళ దైగా నడిచివెళ్ళాల్సి వస్తోంది.

ఈ ప్రాంతంలో రెండు మూడు మస్లిక్ పాయింటాలు 10 ఏళ్ళనాడు నిర్మించినవి కనిపెట్టలేకపోయినని ఉన్నాయి. వాటిలైనా రోజూరీ పారిశుధ్యపు ఏర్పాట్లులేవు అందువల్ల ప్రజలు భారీ ప్రదేశాల్లో ఇండు విమిత్తమై వాడటం అంటుకోగాలు వ్రబలే ప్రమాదాలు ఏర్పడటం జరుగుతోంది.

ఆజిత్‌నగర్‌లు ముగ్గురేటి వరద కన్నిం చేయుట మూడు వైపులా కరకట్టలు ఒక వ్రక్కా లైలు కట్ట విర్మించాడు. ఇక ఇక్కడి వాకరం నీరు. వర్షాకాలం, కాలువలు లేనందున ఎక్కడికిపెళ్ళాలో తెలియక వేటలను మరింత చిత్రవిచిత్రంగా ఉన్నాయి.

రోడ్‌కు ఫర్లాంగుదూరంలో వామకు ఆస్పత్రి

ఇక్కడ ఒక ప్రసూతి కేంద్రంగాని మంత్రశాని ఏర్పాటుగానిలేవు. ఇక పేదకు ఒక ఆస్పత్రి ఉంది, డాక్టరుంటే మందు లుండవు. మందులుంటే డాక్టరుండరు అన్నీవుంటే వయకుబడి ఉన్నవారికి వైద్యం ఇక్కడ వైద్యసదుపాయంలేక గర్భిణీస్త్రీలు పడేబాధ చెప్పలేనంతది.

ఈ ప్రాంతంలోని జనానికంతకీ కలిపి ఒక ఆస్పుర్ ప్రయివేటోక్కాడు పెట్టాడు. ఒకరేకుంపెట్టి రెండు ఎండుం పాకలు



నూతన యంత్రానికి ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి దృశ్యం

తూర్పు జర్మనీ ముద్రణా యంత్రం ప్రారంభోత్సవం

ముద్రాసు వెంకటేశ్వర ప్రెస్‌లో

ముద్రాసు, అక్టోబరు 24

ముద్రాసులోని సోవియట్ సమాచార శాఖ ప్రచురణ "సోవియట్ సమీక్ష" స్థానిక ముద్రణ కర్తదాశ్రీ వెంకటేశ్వర ప్రింటర్స్ వారు తూర్పు జర్మనీనుంచి తెప్పించుకొన్న 'రోటోగ్రాఫ్' ముద్రణ యంత్రానికి ఈ నెల 14 వ తేదీన ముద్రాసులోని సోవియట్ కాన్సుల్ జనరల్ శ్రీ జి. ఐ. కవిసిన్ ప్రారంభోత్సవం చేశారు.

ఉత్సవానికి ముద్రాసులోని సోవియట్ సమాచారశాఖ అధిపతి శ్రీ యస్. వి. సొరోకిన్, సహాయ అధిపతి శ్రీ జి. ఎఫ్. కొవలెవ్, ముద్రాసులోని తూర్పు జర్మనీ వాణిజ్య ప్రతినిధి శ్రీ ఎస్. బిషర్‌క్రౌట్ మొదలైనవారు హాజరయ్యారు.

శ్రీ కవిసిన్ బటన్ నొక్కి మిషను ప్రారంభించగానే "భారత, జి డి. ఆర్. సోవియట్ యూనియన్ ప్రజల మధ్య మైత్రి వర్ధిల్లాలి" అనే పెద్ద అక్షరాలు, ఆంగ్లభాష గాంధీ, లెనిన్, మార్క్స్, ఎంగెల్స్ మొదలైనవారి బొమ్మలు ముద్రింపబడ్డాయి.

ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ప్రింటర్స్ యజమాని శ్రీ వి. వి. సుబ్బారావు స్థానిక న్యూస్‌రీల్స్ హోటల్‌కో విందు చేశారు. సోవియట్, తూర్పు జర్మనీ అతిథులు, అనేక రంగాలకు చెందిన భారతీయులు దాదాపు 150 మంది విందులో పాల్గొన్నారు.

గతకొద్ది సంవత్సరాలుగా వరిచేస్తూ వచ్చిన కృషి చేస్తానని వాగ్దానం చేశారు.

హుజూర్ నగర్‌లో మహిళా బేసిక్ ట్రైనింగ్ స్కూలు

డి.ఇ.ఓ.చే ప్రారంభోత్సవం

హుజూర్‌నగర్, అక్టోబరు 24

నల్గొండజిల్లా, హుజూర్‌నగర్ ఎట్టణంలో ప్రభుత్వ మహిళా బేసిక్ ట్రైనింగ్ స్కూలును జిల్లా విద్యాధికారి శ్రీమతి మృణాళిని ప్రారంభోత్సవం చేశారు.

ప్రభుత్వం స్టయిపండ్ గ్రాంటు యిచ్చే వరకు హాస్టలు ఖర్చును విద్యార్థినులే స్వంతంగా భరించుకునే ఏర్పాటుతో 43 మంది చేరారు.

పాతాళభవన వసతి వట్టణానులే ఉచితంగా కలిగించాల్సి వుంది ఇప్పటి కలాంటివసతి లేకపోవడం 'మహిళా బేసిక్ శిక్షణ' పాఠశాలలోనే తాత్కాలికంగా ఈ పాఠశాలను ప్రారంభించారు.

24 నుండి 31 వరకు బంజరు సత్యాగ్రహం

నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద

నెల్లూరు, అక్టోబరు 24

ఈ నెల 24 నుండి 31 వ తేదీ వరకు జిల్లాకలెక్టర్ కార్యాలయముందు బంజరుకు నట్టాలివ్వాలని సత్యాగ్రహం చేయాలని నెల్లూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ వ్యవసాయ కార్మికసంఘం నిర్ణయంచింపుకున్నాయి.

కోవూరు తాలూకా, నెల్లూరు తాలూకా నెల్లూరు టౌను కమ్యూనిస్టు సమితుల సభ్యుల సంయుక్తసమావేశం 18వతేదీనజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యాలయంలో జరిగింది. శ్రీ పమురాల దశరధరామయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్రీ వ్యాపితంగా యీ నాడు జరుగుతున్న బంజరు దూరు ఆక్రమణ పుద్యమాన్ని గురించి, యిటీవలు యీ ఆందోళనపై జరిగిన జిల్లా కమ్యూనిస్టు కార్యవర్గం రాష్ట్రీ కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశాల నిర్ణయాల గురించి జిల్లా సమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య వివరించారు. సమ్మంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ముత్యాల చిదంబరం జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న బంజరు పోరాటాలను సమీక్షించారు.

కోవూరు తాలూకా వాపు కోవూరు తాలూకా ఆసీసు ఎదుట వరుసగా మూడు రోజులు సత్యాగ్రహం జరపాలని నిర్ణయం తీసుకోవడింది. ధరలు విపరీతంగా పెరిగి పోయివున్న యీ సమయంలో పట్టణాలనుండీనూ యీ ఆందోళనకు వ్యతిరేకంగా ప్రజలను లనుగూర్చి సమీకరించాలని నిర్ణయం తీసుకొని వడింది.

రామదాసు మోటారు కార్మికులకు అండగా రిక్షా కార్మిక సమ్మె

కాకినాడ, అక్టోబరు 24

రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ లోనుగుండిన కార్మికులను వనిలో పెట్టుకోవాలనీ, క్యాజువల్ లేబరును వర్మనెలు చేయాలనీ, 1800 రిక్షా డ్రైవర్లు ఈ నెల 16 వ తేదీ సంఘీనవ సమ్మె చేశారు.

ఈ సందర్భంలో జరిగిన పూరేగింపుకు డాక్టర్ కె. విశ్వనాథం డా॥ హానేసేన్ తదితులు నాయకత్వం వహించారు.

పాకాలపాడు వాగులో మునిగి ఇద్దరుమృతి

సత్తెనపల్లి, అక్టోబరు 24

ఇటీవల పడిన భారీవర్షాలవల్ల ఉధృతంగా వచ్చిన పత్తెనపల్లి తాలూకా పాకాలపాడు వాగుకో ఈనెల 18వ తేదీన ఇద్దరు యువకులుడిగి, ఆ తాకిడికి కట్టుబోలేక కొట్టుకొని పోయి మృతిచెందారు.

మధునటికోజు సాయంత్రం పాకాలపాడు దాటవ వద్ద ఒకడు, గండయ్య దాటవ వద్ద ఒకడు తేలారు. వీరిలోవైనికి యింతవరకు వివరాలు తెలియలేదు.

వీరిద్దరు 15, 18 సంవత్సరాల మధ్య వయస్కులని తెలస్తోంది.

ఉధృతంగా వచ్చిన ఈ వాగుమీదుంగా 3 కోళాలపాటు బస్సులు రాకపోకలుకూడా స్తంభించిపోయాయి. (వి. వి.)

బుడమేరు రిజర్వాయర్ పని వెంటనే ప్రారంభించాలి

కృష్ణా జిల్లా కమ్యూనిస్టు వాయకుని ప్రకటన

కంకిపాడు, అక్టోండు 24

వరదల నివారణకొస్కం. ఎలాంటి ఖర్చారం లేకుండా బుడమేరు రిజర్వాయరు పథకాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మైనేని అప్పారావు స్వామి క్రింద ప్రకటన గావించారు.

'మోసారి అతివృష్టి బుడమేటికి వరదలు, వంట పొలాలు నీటిమునక, రైతుల హాహాకారాలు, ఇవేటిబార్తలు. ఈబుడమేరు వరదలు ఎందరు నివారింపబడలేదు.

బుడమేరు వరదల నివారణకై దుండ్ర గూడెం, నందిగామ గ్రామాలవద్ద ఇంజనీర్లు పరిశీలించి, రిజర్వాయరు, కృష్ణకాకి బుడమేరు వరదనీరు మళ్ళింపు కరకట్టల నిర్మాణం, ఉప్పుటేరు మెరుగుచేసి సముద్రంలో వరద నీరు పోయే ఏర్పాటుకు ఒక సమగ్ర పథకాన్ని ఏనాడో సూచించారు.

ఆనాటి అధికారంలోవున్న సంకీరెడ్డి ప్రభుత్వం రిజర్వాయరును ఆమోదించవలసిందిపోయి 'డైవర్షన్ పథకాన్ని, కరకట్టల నిర్మాణాన్ని మంజూరు చేసింది.

అతివృష్టి వచ్చిన అన్ని సంవత్సరాలోను రిజర్వాయరులేని పథకం నిరుపయోగం అని తేలింది. బుడమేరు వరద ప్రతీకార్యాన్ని ప్రభుత్వం నివారింపలేకపోయింది.

రిజర్వాయరు స్కీమ్‌వ్వాసా చట్టుపట్ల కొంతలో మిగిసిన వర్షపునీటను క్రిందికి రావండా ఆరికట్టడం, డైవర్షన్‌స్కీమ్‌వ్వాసా క్రిందికివాయండా కొంతనీటను మళ్ళింపడం, కరకట్టలద్వారా ప్రవాహాన్ని అదుపుచేయడం ద్వారా కొల్లేరు ప్రాంతంలో నీటి వత్తిడి తగ్గించడం సమగ్రపథకం లక్ష్యం.

రిజర్వాయరు లేకపోవడంచేత బుడమేరు పరివాహక ప్రాంతంలో మిగిసి, ఆతిపేగాగా క్రిందికి వచ్చే నీటవత్తిడి తగ్గించకపోవడం వల్ల వరదలను అరికట్టలేకపోతున్నాము.

మంగళగిరి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఎన్నిక

రు. 25వేల వసూలుకు నిర్ణయం

మంగళగిరి, అక్టోబరు 24

మంగళగిరి గవర్నమెంటు ఆస్పత్రిలో 25 పడకలతో వార్డుబిల్డింగ్ విస్తరింపటానికి ముందు ముందు 40 పడకలకు వరివడే భవన నిర్మాణానికి గ్రామ ముఖ్యుల, వివిధ వర్గ సంఘాల గర కమిటీ ఏర్పాటుచేశారు.

ఆస్పత్రి అభివృద్ధి కమిటీకి గౌరవాధ్యక్షులుగా కానసనభ్యులు శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షులుగా శ్రీ ఆన్నెసంజీవయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ రావూరి మల్లిఖార్జునరావు, శ్రీ ఎ. వెంకట్రామిరెడ్డి, కార్యదర్శిగా శ్రీ కమతం హనుమంతరావు, ట్రాయింటు సెక్రటరీగా శ్రీ కె. సుబ్బారావు, ట్రజరర్‌గా శ్రీలంకానాగేశ్వరరావు యింకా 21 మంది గ్రామ ముఖ్యులను వివిధ వర్గకసంఘాల అసోసియేషన్ల నాయకులను, రైసుమిల్లర్సును కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ఆస్పత్రి భవన నిర్మాణం నిమిత్తం యింతవరకు రు. 15వేలు తండాదాపేయించి రు. 7 వేలకు పైగా వసూలు చేశారు. మొత్తం 25 వేల వసూలు చేయటానికి నిర్ణయించారు.

విజయవాడలో వక్తృత్వ, వ్యాస రచన పోటీలు

ఇస్కస్ ఆధ్వర్యాన

విజయవాడ, అక్టోబరు 24

విజయవాడ ఇస్కస్ ఆధ్వర్యాన గాంధీజీ కతజయంత్యుత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలల, ఉన్నత పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థుల వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, కవితాగోష్ఠి ఈ నెల 28 వ తేదీ స్థానిక విజయవ్యాపోరియర్ కాలేజీలో నిర్వహించబడునని.

ఈ పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు తమ పేర్లను ఆయా సంస్థల, అధికారుల ద్వారా కన్వీనరు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల సంయోజకులు, విజయ ట్యుటోరియల్ కాలేజీ - ప్రకాశంరోడ్, విజయవాడ-2 కు పంపవలయును.

బంచరాయిలపై విపరీత పెనాల్టీలు

— హుజూర్‌నగర్ తాలూకాలో

హుజూర్‌నగర్, అక్టోబరు 21

నల్గొండజిల్లా హుజూర్‌నగర్ తాలూకాలో బంజరాయి, పోరంబోకు మొదలగు లావుసి భూములను వేలాది మంది భూమిలేని వ్యవసాయ కార్మికులు, పేద రైతులు గత 25 సంవత్సరాల నుండి సాగు చేస్తూ వున్నారు. ఈ భూములను సాగుకు తెచ్చి వంట భూములుగా మార్చుటలో సాగుదారులు అనేక వ్యయ,ప్రయాసలకోర్చి ఎనికిలాని భూములను సహితం పంట భూములుగా మార్చారు.

ఈ భూముల విషయంలో ప్రభుత్వం తన విధానాన్ని అనేక దశలలో అనేక విధాలుగా మార్చుకుంటూ వచ్చింది. చివరకు ప్రభుత్వ వత్తిడికి లొంగి వట్టా లిచ్చడానికి గతంలోనే అంగీకరించబడినది. కాని, నాగార్జునసాగర్ ఆయకట్టు ఏరియాపేరుతో ప్రభుత్వం వట్టాల ఉత్సవాన్ని ఈతాలూకాలో ఆమలుజరపుటకు విరాకరించినది. ఫలితంగా ప్రభుత్వం అంగీకరించిన మేరకైనా ఈ తాలూకాలో సాగుదార్లకు వట్టాలు ఇప్పటికైనా లేదు, ప్రభుత్వం వట్టాల ఉత్సవాన్ని తిరువాత ఈ తాలూకాలో వట్టాలు ఇప్పుడు పోయినాసాగుపై పెనాల్టీలు వేయడం మానుకున్నారు.

కాని ఎందుకనో ఇటీవల జరిగిన 1968-1969 సంవత్సరానికి సంబంధించిన ఖమూనా దీరో సాగుపై వివరీతమైన పెనాల్టీలు వేయడం జరిగింది.

పైన సుపరిచిన ఖమూనాందీలో తహసీలుదారు తాలూకా మొత్తంలో మెట్ట సాగుపై 3 నుండి 5 రెట్లు, మాగాణి సాగుపైన ఒకరేటు పెనాల్టీ విధించారు. అనగా లావుసి భూములు సాగుదారులైన పేద రైతులు మెట్ట సాగుపై రు. 13నుండి 20 వరకు మాగాణి సాగుపైన నుండి రు. 40 వరకు ఎకరం 1 కి చెల్లించుకో వలసి వుంటుంది.

గత 4,5 సంవత్సరాల నుండి అనావృష్టి, అతివృష్టి మూలంగా వంటలు దెబ్బతింటూ వస్తున్నవి. ఈ సంవత్సరం కూడ వంటల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నది. పైగా మేనెలో వంభవించిన తుపాను మూలంగా గ్రామాలలో వివాస గృహాలు ముఖ్యంగా గుడిసెలుగా వున్న పేద ప్రజల ఇండ్లు పడిపోయి ఆర్థికంగా నష్ట పోయి వున్నారు.

పేద ప్రజల ఆర్థిక జీవితం దుర్భరంగా వున్న ఈ స్థితిలో గత సంవత్సరములకు సంబంధించి లావుసి భూములపై విధించిన వివరీత పెనాల్టీలు వసూలు చేయడం వల్ల పేదలైన సాగుదారులంతా పెద్ద పెట్టున ఆందోళన చెందుచున్నారు.

శ్రీ ఎం. బుచ్చయ్య మృతికి సంతాపం

పెదగొహతి, అక్టోబరు 24

ఆంధ్రప్రదేశ్ గీత పరిశ్రామిక సహకార సంఘాల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. బుచ్చయ్య మృతికి ప్రదేశ్ గీత పనివారల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సంపెల రామారావు ఒక ప్రకటనలో తమ సంతాపాన్ని వెలిబుచ్చారు.

శ్రీ బుచ్చయ్య 'గీత పత్రిక' మాన నత్రిక సంపాదకులు కూడా.

కృష్ణాజిల్లా భూమి తనఖా బ్యాంకు సిబ్బంది సమావేశం

విజయవాడ, అక్టోబరు 23

కృష్ణాజిల్లా భూమితనఖా బ్యాంకు ఉద్యోగుల యూనియన్ జనరల్‌బాడీ ఈనెల 19 వ తేదీ జరిగింది. శ్రీ వి. వెంకటరత్నం వద్దకు అధ్యక్షత వహించారు.

శ్రీ వి.ఎస్.ఎస్. సైడిపాటి అధ్యక్షులుగా, శ్రీ జి. వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా, శ్రీ డి. తాత్బాయి కోశాధికారిగా, శ్రీ వి. వెంకటేశ్వరరావు వ్రధాన కార్యదర్శిగా శ్రీ జి. వి. సుబ్బారావు సంయుక్తకార్యదర్శిగా మరి నలుగురు సభ్యులతో కార్యవర్గం ఎన్నికైనది.

రాష్ట్ర సంఘానికి - తమ సంఘాన్ని అనుబంధితం చేయాలని తీర్మానం చేశారు

అంధ విద్యార్థులకు పరీక్ష ఫీజులు

అవసరంలేదని ప్రకటన

తిరుపతి, అక్టోబరు 23

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అందులైన విద్యార్థులందరూ పరీక్ష ఫీజు చెల్లించవలసిన అవసరంలేదని విశ్వవిద్యాలయ సిండికేటు తీర్మానించింది.

తిరుపతి దేవస్థానం ఆదాయం

సెప్టెంబరు నెల తిరుపతి దేవస్థానపు ఆదాయం రు. 21,32,716.

ఉపాధ్యాయునికి సన్మానం

చిత్తూరు ఉర్దూ ప్రాథమిక పాఠశాల అసోసియేషన్ చాయ అవుర్ పైకిమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ గౌస మొహద్దీన్‌గారిని సన్మానించారు.

జిల్లా విద్యాధికారి శ్రీ అహమ్మద్ పాషా అధ్యక్షత వహించారు. మాజీ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పై. కృష్ణమూర్తి బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ దస్తగిరి, పంచాయతీ సర్పంచ్ శ్రీ డి. మహబూబ్‌ఖాన్ ఖాతీయ బహుమతి గ్రహీత శ్రీ ఖాన్ బ్లాక్ వబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు శ్రీరంగనాధం పుష్పగుచ్ఛం సమర్పించారు.

శ్రీ గౌస్ మొహద్దీన్‌గారికి సమర్పించిన రు. 116/ ల బహుమతిని ఆయన పేద విద్యార్థుల నిమిత్తం సమర్పించారు.

క్రళ్యాణి రిజర్వాయర్ పథకం నివేదిక

ప్రదేశ్ ప్రభుత్వం చే రెండు నెలల క్రితం నియమించబడిన ఎక్సపర్ట్ కమిటీ క్రళ్యాణి రిజర్వాయరు స్కీము ప్రాథమిక పరిశీలన పూర్తిచేసి ప్రభుత్వానికి తన రిపోర్టు సమర్పించారు. ఈ పథకం పూర్తి చేయుటకు 133 లక్షలు ఖర్చు అగునని, 370 లక్షల గ్యాలన్ల నుంచి 6 లక్షల గ్యాలన్ల మేరకు నీటిని తిరుమలకొండ అవసరాలకు పంపుచేయవచ్చునని ఎగ్జిక్యూటివ్ యింజనీరు శ్రీ రాధాకృష్ణయ్య తన నివేదికయందు వివరించారు. ప్రాజెక్టు పని ప్రారంభించవలసియున్నదని తెలియజేశారు.

రు. 6 లక్షలతో గ్రామీణ విద్యుత్ పథకం ప్రారంభం

గంట్యాడ సమితిలో

విజయనగరం, అక్టోబరు 23

విజయనగరం తాలూకా గంట్యాడ వంచాయతీ సమితిలో 9 గ్రామాలకు సుమారు 6 లక్షల రూపాయల ఖర్చుతో విద్యుద్బుక్తి స్కీమునకు విశాఖ జిల్లాకలెక్టరు శ్రీ పి. ఎల్. శివరాం శంఖుస్థాపన చేశారు.

ఆక్టోబరు 20విజయదశమి రోజున కొండ కామరాపల్లి గ్రామంలో విజయనగరం మున్సిపల్ చైర్మన్ శ్రీఅప్పసానిఅప్పన్నదొర అధ్యక్షతను ఈసభ జరిగింది.

సమితి అధ్యక్షులు శ్రీ సూర్యనారాయణ రాజు స్వాగతం పలికారు. ఈ స్కీము యొక్క ప్రత్యేకతను వివరిస్తూ ఇది ఆంధ్ర ప్రదేశ్‌లో రెండవదిగాను జిల్లాలో మొదటిది గాను అమలు జరుపుతున్నారని అన్నాడు.

శ్రీ పి. సాంబశివరాజు (కానసనభ్యులు) శ్రీ సూర్యనారాయణ (కానన సభ్యులు) శ్రీ సన్యాసిదాబు (నెల్లిమర్ల సమితిఅధ్యక్షులు) మాట్లాడారు.

సమితి అధ్యక్షులు శ్రీ యు. సూర్యనారాయణ రాజు మరికొంత మంది మాట్లాడిన తరువాత శ్రీ సింహాద్రి అప్పారనాయుడు వందన సమర్పణతో సభ ముగిసింది.

9 గ్రామాలకు 123 మోటారు వంపు సెట్లూ, 377 ఇళ్ళకు లైట్లు 9 పబ్లిక్‌లకు, 67 వీధి దీపాలు, ఒక పెద్ద పబ్లిక్‌మకు కావలసిన విద్యుద్బుక్తి ఈ స్కీములో చేర్చ బడినది. అనేక మంది అధికార, అనధికారులు వచ్చారు.

రాజమండ్రిలో కొత్త ఆసుపత్రి నిర్మాణంలో తీవ్ర లోపాలు

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రిలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి దిక్కుమాలిన దైన్య స్థితిలో వుంది.

ఈకొత్తఆసుపత్రినిర్మాణంపూర్తయి సంవత్సరం గడిచినా గృహప్రవేశం జరగలేదు.

ఏదైనా ఒక నిర్మాణం తలపెట్టి నపుడు ముందు చూపుగలవాడు సీటి వసతిని ఏర్పరచుకుంటాడు. అందులో ఆసుపత్రిభవనానికు సీటి వసతి మరింత ముఖ్యం. అలాంటి ముఖ్యమైన సీటి సమస్య ఆసుపత్రికి ఎలా తీర్చాలో పరిష్కారం కాక 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆసుపత్రి దైన్యావస్థలోపడి ఎప్పుడు తెరుస్తారో తెలియని అయోమయంలో వుంది.

అంతేకాక ఈఆసుపత్రి200పడకలతో ఏర్పాటు కావడానికి నిర్మించబడింది కాని ఆసుపత్రి తెరిస్తే 115 పడకలు మాత్రమే వుంటాయట.

ప్రస్తుతం వట్టణం మధ్య వున్న పాత ఆసుపత్రిలో 90 పడకలువున్నాయి.రోగుల వత్తిడికి తట్టుకోలేక నేల్రపక్కలు కూడా ఏర్పాటు చేసి, ఏ రోజూ కాళీ లేకుండా సుమారు 140 మంది ఇన్ పేషెంటులకు చికిత్స చేస్తున్నాడు.

ఆలాంటిది కొత్త ఆసుపత్రిలో 115 పడకలు పుండడం వెక్కిరించినట్లుంటుంది. దాగా చెప్పుకదిన ప్రాంతాలు, ఇంకకంటె జనాభా రక్కువగల జిల్లా కేంద్రాలలో 250 పడకలుగల ప్రభుత్వ హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులు వుండగా, లక్షమ్మాత్రమే వున్న ఒక భయంకరమైన వ్యాధితో బాధవడే వేలాది రోగులు, అత్యధిక జనబాహుళ్యం సాంద్రతగల ప్రాంతంలో కనీసం నాలుగైదు వందల పడకలుగల ఆసుపత్రి అవసరం ఎంతగానోవుంది. ఆలాంటిది 200 పడకలుగల ఆసుపత్రిని నిర్మించి 115 పడకలతో ఆసుపత్రిని ప్రారంభించడం కన్న అవసరమ్మ ప్రజల ఆరోగ్యం వట్ల నిర్లక్ష్యంగాక మరోటి వుంటుందా?

బడ్జెట్టు కోతవల్ల మందులుకొరత వలన ప్రస్తుత ప్రభుత్వ హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలో రోగులు కటకట లాడుతున్నారు.

వ్రస్తుతం ఆసుపత్రికి 1967-68 సంవత్సరాలలో మందుల బడ్జెట్టు సంవత్సరానికి రు. 1,80,000. అదే కాలంలో రోగుల తిండి ఖర్చు బడ్జెట్టు సంవత్సరానికి రు. 1,00,000 కేటాయించబడ్డాయి. రోజుకి వేయిమందికి పైగా బెటు పేషెంట్లు వచ్చేవారు.

కాని 1969-70 సంవత్సరపు బడ్జెట్టు రు. 90,000 మాత్రమే కేటాయించబడిందని ఇంతవరకూ రు. 45,000 ఖర్చు కాబడిట్లు తెలిసింది. అదేవిధంగా రోగుల ఆహారం బడ్జెట్టు ఈసంవత్సరం రు. 40,000లకి కుదించి మంజూరు చేసినట్లు తెలిసింది.

మందుల బడ్జెట్టు కోతపెట్టడం వల్ల కొనవలసిన మందులు కూడా తగ్గి రోగులకు సక్రమంగా ఇంజక్షన్లు ఇవ్వడం జరగనందున బెడ్ పేషెంట్ల సంఖ్య బాగా వడిపోయింది. బడ్జెట్టు కోతవల్లే కొద్దిగా వచ్చే ఇంజక్షన్లలో సైతం "కొంత గారడీ" జరుగుతున్నదని ఆసుపత్రిలో గుసగుసలు లేకపోలేదు. ఇటీవల వచ్చిన ఆసుపత్రి సూపరింటెండెంటు నీతిమంతుడు కావడం, నిక్కచ్చిగా ఎవ్వరినీ చూసడం కొంత మందికి కంటగింపుగా వుందని, ఈయన ఎన్నాళ్ళు బోడా అని ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది.

ఏది ఏమైనా మంత్రులు తమ పదవుల కోసం సాగించే పాకులాటలో ఓ చూపు ప్రజల అవసరాలపై కూడా చూడాలని జనాభిప్రాయం

కొత్తగా నిర్మించిన ఆసుపత్రికి పెంటనే మంచినీటికొరత తీరే స్కీము తయారుచేసి, 200 పడకలలో ఆసుపత్రిని పెంటనే తెరవాలి.

ఈ సంవత్సరం కోతపెట్టిన మేరకు తిరిగి ఆసుపత్రి మందులకి.

మునక మూలంగా వచ్చిన నష్టాన్ని అంచనా వేయించాలి

గుంటూరుజిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి

రేపల్లె, అక్టోబరు 24

ఇటీవల భారీ వర్షాల మూలంగా రేపల్లె తాలూకాలో వంటలకు, ఇండ్లకు జరిగిన నష్టాన్ని అధికారులకు తెలియజేసి అందనా కట్టించాలని రేపల్లెకు చెందిన ఒక ప్రతినిధి వర్గం జిల్లాకలెక్టర్, ఆర్.డి.ఓ.లకు విజ్ఞప్తి చేసారు.జిల్లా కలెక్టర్, ఆర్.డి.ఓ. నీటి మునకకు గురైనప్రాంతాలను చూడవచ్చిన వెంటనే గురైనవారిని వరిహారం ఇవ్వవలసిందిగా ఈ ప్రతినిధివర్గం వారిని కలుసుకొన్నది.

ప్రతినిధివర్గంలో తాలూకా రైతు సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ మండవ భాస్కరరావు,తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మద్దాల వెంకటేశ్వర్లు, వట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి అబ్దుల్ జబ్బార్, తాలూకా యువజన సంఘ కార్యదర్శి శ్రీ గోనేనేని సుబ్బారావు, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ చేరపూడి గయ్యలు, జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కొరటాల సత్యనారాయణ వున్నారు.

కలెక్టర్ మునకకు గురైనవారికి వట్టణంలోను, గ్రామాలలోను భోజన వసతికై 7 కేంద్ర

విశాలాంధ్ర

1969 అక్టోబరు 25 శనివారం

తిరిగి మత కల్లోలాలా?

శాంతించిందను కుంటున్న అహమ్మదాబాద్‌లో తిరిగి మతకలహ మహమ్మారి తలఎత్తింది. ఉపసంహరించదలచుకున్న కర్ఫ్యూ పొడిగించారు. సూరత్ జిల్లాలోని ఒక తాలూకాలో కర్ఫ్యూ విధించారు.

ఈ మూల పశ్చిమబెంగాల్లో, జగద్దల్ పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన దుర్ఘటనలలో ఇప్పటికి 17గురు మరణించారు. 700 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

రాజధాని నగరమైన ఢిల్లీలో, జమియా మిలియాను దహించటానికి కొందరు దుండగులు చేసిన యత్నం అతి నిచ మైనది. సకాలంలో ఈ ప్రమాదం నివారించబడింది.

మాజీ రాష్ట్రపతి కీ. శే. జాకిర్ హుస్సేన్ స్థాపించిన విద్యాసంస్థ జమియామిలియా, అనుదినయాన్ని ఈ సందర్భంలో గుర్తుంచుకోవాలి.

దేశం నలుమూలలా తలఎత్తుతున్న ఈ దుర్ఘటనలు యాదృచ్ఛికంకావు. ఏదో పరమ కిరాతకమైన ప్రచ్ఛన్న హస్తం పీటి వెనుకఉన్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, హెచ్చరికలతో, విజ్ఞప్తులతో కాలయాపనచేసి ఇక లాభంలేదు.

అహమ్మదాబాద్ ఘోరకలి తర్వాత తిరిగి అట్టి దురంతాలు దేశంలో ఏమూల జరిగినా, అది సహించరాని విషయం.

తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోడానికి 'సిండికేట్' ముఠా, చేస్తున్న సన్నాహాలు, వాటిని ఎదుర్కోటానికి ప్రధాని వర్గీయుల యత్నాలతో కాంగ్రెసు నాయకత్వం తలమున్కలౌతున్నది.

మరొకవైపున, కేరళ, బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాల పరిస్థితీ అయోమయంగా ఉంది. ముఖ్యంగా కేరళలో ఐక్యసంఘటన ప్రభుత్వం నిలుస్తుందా లేదా అనే సందిగ్ధంలో పడింది.

ఈ అదును చూచుకుని కుల, మత విద్వేషశక్తులు, దేశ వ్యాపితంగా మతకలహాలను ఒక పథకం ప్రకారం రెచ్చ గొట్టటానికి యత్నిస్తున్నాయి.

ఈ దుష్టయత్నాలను మొగ్గలోనే తుంచివేయాలి.

గత జాతీయ సమైక్యతామండలి సమావేశంనుండి వాకౌట్ చేసిన జనసంఘం ప్రతినిధి ప్రవర్తనను, ఆ పార్టీ నాయకుల ప్రసంగాలు, పర్యటనలు తదితర కార్యక్రమాలను ప్రభుత్వం జాగ్రత్తగా కనిపెట్టి ఉండాలి. ఆర్. యస్. యస్. ను వెంటనే నిషేధించాలి. ఇవేవీ చేయకుండా, చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుని లాభం లేదు.

'ముఠాదారీ'పద్ధతిరద్దుఉత్తర్వు

శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లాల్లోని ఏజన్సీ ప్రాంతంలో "ముఠాదారీ", "మహల్" పద్ధతిని రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆర్డినెన్సులు రెండు జారీచేశారు. ఈ ఉత్తరువులవల్ల పురాతన దోపిడీ పద్ధతుల క్రింద సాగుచేయబడుతున్న భూములు సైత్వారీ భూములుగా మార్చబడి గిరిజన సాగుదార్లకే జిరాయితీ హక్కును కలిగించే అవకాశం యేర్పడింది.

అధికారంలోవున్న కాంగ్రెసు ప్రభుత్వం ఇంత కాలంగా ఈ సమస్యను పరిష్కరించకపోగా, గిరిజనరైతాంగాన్ని క్రూరంగా దోపిడీ చేస్తున్న వర్గాలకే రక్షణ కల్పిస్తూ వచ్చింది. ఎన్ని హెచ్చరికలుచేస్తున్నా చర్మం మొద్దుబారి చలనంలేని పాలకవర్గానికి ఇటీవల ఆ ప్రాంతాల్లో జరిగిన సాయుధ సంఘర్షణలు ముల్లు పోట్లుగా తగిలి ఈ మేలుకొల్పుకు కారణమైన సంగతి ఎవ్వరూ కాదనలేరు.

ఈ ఘటనలను కేవలం శాంతిభద్రతల సమస్యగా చూడటం అవివేకమనీ, బలప్రయోగంతో వీటిని అణచటానికి ప్రయత్నించక సమస్యకు సముచిత పరిష్కారంచేసి గిరిజనులకు న్యాయం చేకూర్చమనీ హెచ్చరిస్తూనే వచ్చాం. నేటికిగాని ప్రభుత్వానికి ఈ కాస్త వివేకమైనా కలగలేదు. అయినా ఈ ఆర్డినెన్సు జారీచేయటంతోనే సరిపోదు. దీనిని లక్ష్యశుద్ధితో వెను వెంటనే అమలుపరచటంపై ఆధారపడివుంది. ఏ చట్టం చేసినా అందులో అవసరహంశాలకంటే హంసపాదులే అధికంగా వుంచటం కాంగ్రెసు ప్రభుత్వ అవలక్షణాల్లో ఒకటి. ఈ ఉత్తరువుల అమలులో జాప్యం లేకుండా చూడటం, గిరిజనుల హక్కులకు ఏ మాత్రం భంగంకలగకుండా చేయటం ముందున్న సమస్య.

ఈ ప్రాంతంలో ఇటీవల 'నక్సల్బెట్లు' గిరిజనుల హక్కులను రక్షించే ఉద్దేశంతో సాయుధ చర్యలకు పూనుకున్న విషయం అందరికీ తెలిసిందే. వీరి విధానంతో మేము ఏకీభవించలేకపోయినా, ప్రజాతంత్ర ఉద్యమ పురోగతికి నష్టంకలిగేదుందుకు విధానంగా మేము విమర్శించినా- వారి లక్ష్యంమాత్రం గిరిజనులపై జరిగే దోపిడీని నిర్మూలించటం, వారికి న్యాయం చేకూర్చటం అనే విషయంలో మాకేమాత్రం సందేహంలేదు.

ఈ సమస్యను పరిష్కరిస్తానంటూ ముందుకు వచ్చిన ప్రభుత్వం-పగసాధింపు ధోరణితో సాగించే తన దమన కాండను విరమించి - గిరిజనులపైనా, వారి పోరాటానికి నాయకత్వం వహించిన వారిపైనా పోలీసు చర్యలు ఆపుచేయటం వివేకమని పించుకుంటుంది. నక్సల్బెట్లుగూడా తమ విధానాన్ని మార్చుకుని ఇతరప్రజాతంత్రశక్తులతో చేయిగలిపిగిరిజనులకు న్యాయం కలిగించటానికి సముచిత పోరాటమార్గాన్ని చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

బెంగాల్ ట్రేడ్‌యూనియన్ బిల్లులో కార్మికవర్గవ్యతిరేకదోరణి

ప్రభుత్వ బెంగాల్ ట్రేడ్ యూనియన్ల సవరణ (1969) బిల్లు శాసనసభ ఆమోదం పొందింది. రాష్ట్రపతి ఆమోదం పొందితే చట్టమై అమలుకొస్తుంది. భారతదేశం మొత్తంమీద యీ చట్టమొక్కటే ట్రేడ్ యూనియన్లు తప్పనిసరిగా గుర్తింపును పొందే హక్కునూ, పోటీ యూనియన్లన్న సందర్భంలో రహస్య బ్యాలట్ ద్వారా ఆశ్రయాధికరణంలో ఏ యూనియను గుర్తింపును పొందే హక్కునూ కార్మికులకు కల్పిస్తున్నది.

ఎ. ఐ. టి. యు. సి. చొరవ

ట్రేడ్ యూనియన్ల గుర్తింపులో ట్రేడ్ యూనియన్ల రిజిస్ట్రేషనుకు వివక్షరాహిత్యం వంటి సామాన్యంగా కాంగ్రెసు ప్రభుత్వాల హంగుదారు సంస్థలైన ఐ. యన్. టి. యు. సి. యూనియన్లకు గుర్తింపు వచ్చేది. ఎ. ఐ. టి. యు. సి కి చెందిన యూనియన్లే పెక్కుటి వర్కర్లకు ప్రతినిధిత్వానికి ప్రయోజనం లేకపోయేది. అందువల్ల ఎ. ఐ. టి. యు. సి. మొదటినుండీ గుర్తింపు సమస్యను రహస్య బాలెట్ద్వారానే నిర్ణయింపబడాలనీ, అది కాకుండా విరుద్ధ చిత్తానికి పనిరాదనీ ఆందోళన చేస్తూ వచ్చింది.

పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో ఐక్యసంఘటన ప్రభుత్వాలేర్పడటంతో కార్మికులు యీ హక్కును సాధించుకునే అవకాశం లభించింది. అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కేంద్ర కార్యాలయం యీ విషయంలో వెంటనే చొరవ తీసుకున్నది.

పట్టిమ బెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వం 1969 మార్చిలో యేర్పడిన వెంటనే ఎన్. ఎ. డాంగే. బెంగాల్ ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి యైన మనోరంజన్‌రాయ్ ఐక్యసంఘటన కార్మిక మంత్రి క్రిష్ణపాదఘోషును 1969 మార్చి 10 వ తేదీన కలుసుకుని ట్రేడ్ యూనియన్ల గుర్తింపు బిల్లు చిత్తు ప్రతిపాదనలను అందజేశారు.

ఎ. ఐ. టి. యు. సి. వినాశం తనుగుణ్యమైన బిల్లు ముసాయిదా నొకదాని ఎ. ఐ. టి. యు. సి కార్యాలయం తయారుచేసి రాష్ట్ర కాబినెట్టికి ఎంపడం జరిగింది. వచ్చిన బెంగాల్ కార్మికమంత్రి ఎ. ఐ. టి. యు. సి చిత్తు ప్రతిపాదనను మంత్రివర్గం ముందుంచుతానని వాగ్దానం చేశాడు.

పట్టిమ బెంగాల్ కార్మిక సలహా సంఘంలో చర్చింపబడ్డ తరువాతనే 1969 జూన్ నెలలో చిత్తుబిల్లు తయారైంది. కాని యీ చిత్తు బిల్లు బెంగాల్ కార్మిక మంత్రి ద్వారా వచ్చినికి అందుకే ట్రేడ్ యూనియన్ల రిజిస్ట్రేషనుకు అడనపు అధికారాలిచ్చేదిగా తయారుకావటం ఆశ్చర్యకరం.

బిల్లులోలోపాలు

"తనకు విజ్ఞప్తులందినా, లేక తనకు కోచిన యెకలా" ట్రేడ్ యూనియన్ల రిజిస్ట్రేషను ట్రేడ్ యూనియన్ల కార్య నిర్వాహక వర్గ సభ్యులను గురించిన వివరంలోనూ, లేక అట్టి సభ్యులను లొంగించే విషయంలోనూ తోక్కోని తీర్పు చెప్పటానికి రిజిస్ట్రారుకు ఆట్టి తీర్పు నైన ఆస్కారంయిచ్చేది.

ఇలాంటి అధికారం రిజిస్ట్రార్లకు కియ్యటం ఎ. ఐ. టి. యు. సి. ఎన్నడూ వ్యతిరేకిస్తూ వచ్చింది. అనేక కార్మిక సమావేశాల్లో కాంగ్రెసు ప్రభుత్వాలు అలాంటి ప్రతిపాదనలు చేసినప్పుడల్లా ఎ. ఐ. టి. యు. సి. ఇతర అభిన్న కేంద్ర కార్మిక సంఘాలూ తీవ్రంగా ప్రతిఘటిస్తూ వచ్చాయి. మరిన్నిసు "విప్లవ" మార్క్సిస్టుసార్టీ తరపున క్రిష్ణపాదఘోష బిల్లులో అలాంటి ప్రతిపాదనే చేశాడు.

గుర్తింపుకు షరతులు

తానునవలంబించిన కొచ్చిన చిత్తుబిల్లులో విప్లవాయమైన మరొక ప్రతిపాదన కూడా ఉన్నది. ట్రేడ్ యూనియన్ల గుర్తింపు అర్హతలు నిర్దేశించడానికి సంబంధించి ప్రతి సంవత్సరమూ అంతకు పెరిగిన మైన లేదేన కార్యవర్గ మెన్నుకొనబడవలెను" అని "కార్యవర్గ సమావేశం కనీసం మూడు నెలల కొకసారి జరగవలెను" అని ట్రేడ్ యూనియన్ నియమావళిలో తప్పక ఉండాలని నిర్దేశించబడినది

ఏ ట్రేడ్ యూనియన్లైనా క్రమబద్ధంగాను, ప్రజాస్వామిక పద్ధతిలోనూ ఎని చేయవలసి అవసరమెంతో ఉన్నది. కాని దీనిమీద రిజిస్ట్రారును, పోలీసు నిమా పెట్టి, సరిగా పనిచేయకుండా లేక సాకుతో ట్రేడ్ యూనియన్లను తుడిచిపెట్టే అధికారం ఆ ఉద్యోగికి యివ్వటం మాత్రం కార్మికులెన్నటికీ అంగీకరింపరాదు. ఈ అంశాలు నియమావళిలో ఉండి గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్లు సాధా పీటిని క్రమబద్ధంగా అనుబంధపరచటం లేదన్న మిష మీద గుర్తింపు రద్దుచేయవచ్చును.

సమ్మెవల్లనో, లేక ముమ్మరమైన ట్రేడ్ యూనియన్ ఉద్యోగులు కేటాయించిన వల్ల ఉద్యోగులు కేటాయించిన వల్ల లేక వీటిలోపిన కారణంవల్లనో అందుబాటులో లేకపోవడానికి వీలుగా నిబంధనలు రూపొందించడానికి పీ, రామమూర్తి (మార్క్సిస్టు). మనోరంజన్‌రాయ్ (మార్క్సిస్టు). కైలేస్‌పాల్, సతీష్‌బాబూ (ఎ. ఐ. టి. యు. సి. కార్యకర్తలు) యం. కె. వంశీ (మార్క్సిస్టు)గారలతోకూడిన ఉపసంఘాన్ని నియమించింది.

ఉపసంఘం ఆనేక గంటలు చర్చించిన కార్యవర్గ నియమాలకు ఏకగ్రీవంగా ఆ మోదించి తదనుగుణంగా బిల్లు క్లాజులన్నిటికి సవరణలను రూపొందించి, వివరణాత్మకమైన లేఖతోపాటు సభ్యులు బెంగాల్ కాబినెట్ వర్గానికి, యితరులకూ వంపి బిల్లును అమలుచేసే విధానాన్ని గురించి తెలియజేసే చూచనలు కోరింది.

ఈ సవరణలను కార్మికమంత్రి ముందు పెట్టే క్లాజులను చిత్తుగానే వరలిపేయటం జరిగింది

కార్మికమంత్రి ఎ ఐ టి. యు. సి సభ్యులిచ్చిన మెమోరాండానికి జవాబు ప్రాయడం కాని. చిత్తుబిల్లు ప్రతిని ఎందడంగాని చేసి మ్యాదను కూడా మరు చాడు. అయినా చిత్తు బిలో చేర్చిన అంశాలను గురించి తెలుపుతున్న జూలై 23 వ తేదీన ఎ.ఐ.టి యు. సి. తన అభిప్రాయాలను కార్మిక మంత్రికి లేఖ ద్వారా తెలిపింది.

గుర్తింపు ఎందుకు?

రిజిస్ట్రారుకు దఖలు చేయబడ్డ విరుద్ధాధికారాలతో పాటు,మరో ముఖ్య విషయం ఉంది. ఒక ట్రేడ్ యూనియన్ గుర్తింపు అంటే, కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలమీదా యజమానులతో సంప్రదింపులు, రాయబారాలు, బేరాలు, జరిపేందుకు ఆ ట్రేడ్ యూనియనుకు ప్రాతినిధ్య హక్కును కలిగన్న మాట. అంటే గుర్తింపు ప్రధానంగా యజమానులకూ కార్మికులకూ మధ్య సంబంధాలకు సంబంధాలను చెందిన సమస్య. కాని యీ బిల్లు గుర్తింపును కార్మికులకూ, ప్రభుత్వానికి సంబంధంగా ఎరగజేస్తున్నది.

యజమానులకూ, కార్మికులకూ గుర్తింపు విషయమై వివాదం వచ్చినప్పుడు ప్రభుత్వం ఆని అధికారంతో కార్మికుల పక్షాన నిలవవలసి ఉన్నది. యీ అంశం బిల్లులో లోపించింది. ఎ. ఐ. టి. యు. సి. ప్రతిపాదనలో ఒక పరిశ్రమలో, లేక వ్యాపార సంస్థలో ఒకే యూనియనుంటే, ఆ యూనియన్ చెందినదానికి తప్పక గుర్తించాలి. ఒకటి కన్నా ఎక్కువ యూనియన్లుంటే రహస్య బ్యాలెట్ ద్వారా మెజారిటీ ప్రాతినిధ్య సమస్య తేలవలసి ఉన్న యూనియన్లన్నీ వని చేసి గుర్తింపాని పుంది, బెంగాల్ ప్రభుత్వ బిల్లులోని యీ లోపాన్ని గురించి తెలియజేస్తే కార్మికమంత్రి జవాబైనా యివ్వలేదు

ఆగస్టు 23, 24 తేదీల్లో ఎ. ఐ. టి. యు సి. కార్యవర్గం ఢిల్లీలో సమావేశమై బిల్లును గురించి చర్చించింది దానికి సవరణలు చూపొందించడానికి పీ, రామమూర్తి (మార్క్సిస్టు). మనోరంజన్‌రాయ్ (మార్క్సిస్టు). కైలేస్‌పాల్, సతీష్‌బాబూ (ఎ. ఐ. టి. యు సి. కార్యకర్తలు) యం. కె. వంశీ (మార్క్సిస్టు)గారలతోకూడిన ఉపసంఘాన్ని నియమించింది.

ఉపసంఘం ఆనేక గంటలు చర్చించిన కార్యవర్గ నియమాలకు ఏకగ్రీవంగా ఆ మోదించి తదనుగుణంగా బిల్లు క్లాజులన్నిటికి సవరణలను రూపొందించి, వివరణాత్మకమైన లేఖతోపాటు సభ్యులు బెంగాల్ కాబినెట్ వర్గానికి, యితరులకూ వంపి బిల్లును అమలుచేసే విధానాన్ని గురించి తెలియజేసే చూచనలు కోరింది.

ఈ సవరణలను కార్మికమంత్రి ముందు పెట్టే

(మిగతా 8 వ పేజీలో

పరిచయం

విల్లీబ్రాంట్

ప్రస్తుత జర్మనీ సోషల్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడైన హెర్‌బర్ట్ఫ్రీడ్రిచ్ విల్లీ బ్రాంట్. ఫ్రీ డెమోక్రాటిక్ పార్టీ సహకారంతో ఈ నెల 21 న. జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ ఛాన్సలర్‌గా ఎన్నికైనాడు. విల్లీబ్రాంట్ ప్రముఖ వ్యతికారదయుత; జర్మనీ హిట్లర్ పాదాక్రాంతమైన కాలంలో 13 సంవత్సరాలు ప్రవాస జీవితం గడిపిన రాజకీయ నేత; కాలాన్ని గుణంగా జర్మన్ రాజకీయ రంగంలో మార్పులను ప్రవేశ పెట్టాలని పస్తుతం ఆయన అభిలషిస్తున్నారు.

విల్లీ బ్రాంట్ 1913. డిసెంబర్ 18 న ఉత్తర జర్మనీలో ఒక పేద కుటుంబంలో జన్మించారు; 1932 లో సెకండరీ విద్యను పూర్తిచేసి, ఉన్నతవిద్య నభ్యసించడానికి ఆరిక స్తోమత లేక ఒక సోషల్ డెమోక్రాటిక్ పార్టీ పత్రికలో రాజకీయ వ్యాసాలు రాసే వ్యాపంగాన్ని చేపట్టారు. చిన్న తనంలోనే ఆయన సోషల్ డెమోక్రాటిక్ రాజకీయాలపైపు ఆకర్షింపబడ్డారు.

ఫాసిస్టుల మూకదాడినుండి తప్పించుకొనేనిమిత్తం విల్లీబ్రాంట్ 1933లో నార్వే పారిపోయి. ఆరేళ్ళలో ఓవసిస్తోన్నజర్మన్ సోషలిస్టులను సంఘటితపరుస్తూ వ్యతికారదయుతగా 1940 వరకూ కాలం గడిపాడు. స్వెయిన్‌లో అంతర్యుద్ధం జరుగుతున్న రోజుల్లో (1936-39) విల్లీ బ్రాంట్ నార్వేజియన్ వ్యతికా విలేకరిగా ఆ దేశంలో పర్యటించాడు.

1940 లో జర్మన్ మూకలు నార్వేను ఆయించి. విల్లీ బ్రాంట్‌ను అరెస్టు చేశాయి. కాని. బ్రాంట్ పానిస్టుల బారినుండి తప్పించుకొని తటస్థదేశమైన స్వీడన్‌లో తలదాచుకొని, రెండేళ పవంద యుద్ధానంతరం జర్మనీకి తిరిగి వచ్చి సోషల్ డెమోక్రాటిక్‌పార్టీ రాజకీయాల్లో ప్రవేశించాడు.

యుద్ధానంతరం బ్రాంట్ రాజకీయ రంగంలో చరుకుగా అభివృద్ధి చెందాడు. 1949 లో ఆయన బండ్‌స్టాగ్ (పార్లమెంట్ దిగువసభ) సభ్యుడుగా ఎన్నికైనాడు. 1957-66 మధ్యకాలంలో పశ్చిమబెర్లిన్ మేయరుగా పనిచేశాడు. 1964 లో సోషల్ డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైనాడు. 1966 లో పశ్చిమజర్మన్ వైస్‌ఛాన్సలర్‌గా ఎన్నికై మొన్నటి వరకూ విదేశాంగ మంత్రిగా పనిచేశాడు.

విల్లీబ్రాంట్ సోషలిజమన్ మహాశయుడని విశ్వాసాయుడు. వారికి ముగ్గురు కుమారులు పున్నారు. బ్రాంట్ పుత్రుల్లో ఒకరు నినీయార్కర్.

నెహ్రూ జీవించిపున్న కాలంలో విల్లీ బ్రాంట్ ఒకసారి భారతదేశంలో పర్యటించాడు.

— దేవ్

రిజర్వు పోలీసుల క్యాంపు లెత్తివేయాలి

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి డిమాండ్

ఖమ్మం, అక్టోబరు 23

నక్సల్బెట్లను అణచాలనే పేరుతో ఖమ్మం జిల్లాలో నెలకొల్పిన సెంట్రల్ రిజర్వుపోలీసు క్యాంపులను ఎత్తివేయాలని, ప్రస్తుతం యీ జిల్లాలో ఎలాంటి కల్లోలాలు జరగడం లేదని, ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు సమితి ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం యినెల 19 వ తేదీ కొత్తగూడెంలో శ్రీ కె. వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దండ్ల రాజేశ్వరరావు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ సల్లూరి గిరివరాదరావుగారులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

ఖమ్మం సత్యాగ్రహ పోరాటాల్ని గూర్చి సమీక్షిస్తూ ఇప్పటివరకు ఆక్రమించుకున్న భూములకు పట్టాలు సాధించాలని ఇంకా మిగిలివున్న ఖమ్మం భూములు పేదలు ఆక్రమించుకొనుటకై ప్రోత్సహించాలని, యీ నెల 27 నుంచి 31 వ తేదీవరకు వరుసగా 5 రోజులపాటు మధిర, ఖమ్మం, కొత్తగూడెం, బూర్గంపాడు, భద్రాచలం కేంద్రాల్లో ఒక్కొక్కరోజు బహిరంగ సాయంత్రవేళల సామూహిక సత్యాగ్రహాన్ని పెద్దఎత్తున జరపాలని కార్యక్రమం తీసుకున్నారు.

గ్రామాల్లో నేటికినీయాయంను పట్టాలు చేయబోయేవారికి గ్రామాధికారు, రెవిన్యూ అధికారులు కలసి ఇనాందారుకు తెలియకుండానే దొంగ సంతకాలు చేయించి వీరిమానులను కొంతమందికి అమ్మినట్లుగా నమోదు చేయిస్తూ వారికే పట్టాలు చేయించే తంతు పల్లెపల్లెలా అనేక వార్తలు వ్యాపించాయి. కాబట్టి చాకిరి ఇనాందారు స్వాధీనంలో భూమి లేకపోయినప్పటికీ దాన్ని ఇనాందార్లకే మొదట పట్టాలు యివ్వాలని, దొంగపట్టాలు చేసే విధానాన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఈనాటికి ఖమ్మం భూములను పంచుతామని ముఖ్యమంత్రి ప్రకటించిన మూడు నాలుగు కార్యక్రమాలైన కమిటీ ఆనేక ఆనుమానాలను వెళ్ళబుచ్చుతూ లోగడ ఖరారుచేసిన విషిద్ధ భూమిని పరిరక్షించాలని వేర ప్రాంతాల ఆక్రమణలోవున్న భూములను తొలగించడం ఖండా వారికే పట్టాలు యివ్వాలని, డెటూ కేసులేని ఆకమించిన భూములను రెజిస్ట్రేషన్ పాస్టు పత్రకంనుండి వేరు చేయాలని, కొత్తగా వేయబడిన పాస్టులు లైసెన్సులను ఎత్తివేయాలని, భద్రాచలం ప్రాంతంలోవున్న ఖు. ఏ. భూములను పేదలకు పట్టాలు యివ్వాలని, ఆప్రాంతంలో భూస్వాములు ఆక్రమించిన భూమిని తిరిగి హరిజన, గిరిజన ప్రజలకు యివ్వాలని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానించారు.

పోలీసు క్యాంపుల్లో ఏనిలేకుండా వుండి పోలీసులు తప్పుతాగడం స్త్రీలను అవహేళన పర్చడం, ఆయాయకులను బెదిరించి డబ్బు కాజేయడంలాంటి దర్మ లకు పాల్పడుతు మూలాన ప్రజలు యిబ్బందిని ఎదుర్కున్నారు. కొన్నిచోట్ల ఖమ్మం సాగుదార్లను కూడా ఈ పోలీసులు బెదిరిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నవి, కాబట్టి ప్రభుత్వం తక్షణమే సి ఆర్. పి. పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

బుర్రకథాకళాకారునికి సన్మానం

కోరుకొండలో

కోరుకొండ, అక్టోబరు 22

రాజమండ్రి ఆలిండియా రేడియో నవరాత్రి మహోత్సవాల కమిటి ఆధ్వర్యాన ఈ నెల 14 న ప్రఖ్యాత బుర్రకథా కళాకారుడు ప్రభంజన కోటేశ్వరరావును సన్మానించారు.

సభకు శ్రీ బొడ్డాడ వెంకటరత్నం అధ్యక్ష వహించాడు.

ప్రముఖ రంగస్థల నటులు శ్రీ ఎన్. వి ఎల్. నరసింహారావు శ్రీ కోటేశ్వరరావు కళానైపుణ్యాన్ని ప్రశంసించారు.

రు. 200 వసూలు రు. 1000 వాగ్దానం

కడపల్లో కమ్యూనిస్టుపార్టీ సభ్యుల ఎన్నికల ప్రచారకార్యక్రమం

కడప, అక్టోబరు 24

ఈ నెల 18, 19 తేదీలలో కడపలో పూ ప్రచురులను కలుసుకుని కమ్యూనిస్టు పార్టీ నిధి వసూలు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొ మొదటి సభ్యుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డి. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి.

ఈ దేశంలోని నిరుపేదరాసు గాంధీజీ "దరిద్రనారాయణు"లని పిలిచేవారు. నాడు యజ్ఞాది దీక్షలతో గొల్వడం ఎంత పుణ్య కార్యంగా భావించుకొనేవారో, ఈ నిరుపేదరాసు సేవించడం, వారి దైన్యస్థితిని తొలగించడం అంత పవిత్ర కార్యంగా భావించారని గాంధీజీ ఉద్దేశ్యం.

దేశం స్వాతంత్ర్యం పొంది రెండు దశాబ్దాలు దాటిపోయింది కాని ఈదేశంలోని దరిద్రనారాయణులు పరిస్థితి ఇంకా 'దరిద్రం' గానే ఉంది వారి దైన్యస్థితి ఏమీ మారలేదు. గాంధీజీ హాస్తాలను అయిన జీవించి ఉండగానే, ఆయన కిష్టమై అనుమానం పాదజేసిన నంగతి దరిద్రం పర్యాయంగా చెప్పుకొనేదే కాని స్వారంత్యం ఏర్పడిన తరువాత కాంగ్రెసు పాలనలో పుణ్యమా అని మన దేశంలో నరికొత్తరికం దరిద్రనారాయణులు తయారైనారు.

ముఖాముఖి

ఎవరీ ఆధునిక "దరిద్రనారాయణులు"

దారిద్ర్యాన్ని" కూడా పోగొట్టాయి మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవాసు కూడా యథా విధంగా కొన్ని ప్రమాణాలను ఏర్పరిచినట్లు అతి స్వల్పంగానయినా విద్యా. 'దరిద్ర నారాయణులకు' మొట్టమొదటిసారి రేషన్కార్డులయ్యాయి. పుణ్యం' పురుషార్థం రెండూ వచ్చాయి.

ఇదిలా ఉండగా, ఇప్పుడు యు పి ప్రభుత్వం ఈ ఆధునిక "దరిద్రనారాయణుల" ఆపోడానికి మరో సరికొత్త సహాయం ప్రకటించింది. బింగిపై ఏ మాత్రం పై - కాని వారు దరిద్ర నారాయణులు: పాపం! ఎంతో "ఎలిపేకలైన" వారు!

వీరు దరిద్రనారాయణులు కాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నెన్ని విధాల ఎన్నెన్ని కోట్ల మేరకు వీరికి సహాయాలు చేస్తున్నా, ఆపసిబాదూ?

ఉదాహరణకు బిర్లా కుటుంబాన్నే తీసుకుందాం. ఈ "దరిద్ర నారాయణులకి మనుష్యులకోడా ఏకి చేరెయ్యాలి మిగులేని. యు. పి. ప్రభుత్వం 2800 ఎకరాల భూమి మన్నుగుమ్మలు యిచ్చింది. ఎందుకో, కాంగ్రెస్ పాలనలో ఉన్నప్పుడు పాపం! వాళ్ళు కూడా బిర్లాలు "దారిద్ర్యా వస్థ మాపి తొలిసారి కొన్నిచేల ఎకరాలకు సాగుచేసుకోమన్నాడు. కాని యిందుకు 'కిస్తుని' కమ్యూనిస్టులు రద్దిచేయాలు. "విద్రాక్షిణ్యంగా" బిర్లాలపై ఆంక్షలు చేసి కాంగ్రెస్ పాలకులు ఈ "పాపానికి" ఒడిగట్టారనుకోండి!

కేంద్రప్రభుత్వం అధికారికంగా మొన్నటి వరకు కూప్పన్నుముగా "దరిద్ర నారాయణులు" అని పిలిచేవారు. దీనికోద్ధారాలు విరాణనే సరికి "హృదయం చలించి" వడ్డీలేకుండాను, అతి తక్కువ వడ్డీపై అనేకకోట్ల రూపాయలు అప్పులు యిచ్చారు. లైసెన్సులు, పర్మిట్లు గూడా దండిగా యిచ్చింది "లైసెన్సుల రాజ్" నైనా అయినట్టున్నది? అవలు ఏ ప్రభుత్వమైనా, ఎక్కడైనా ఆ విధంగా యిస్తున్నదా? అన్నది అసలుప్రశ్న. ఆ విధంగా యిస్తున్న ఉదాహరణ మరొకటి వినవలదు.

కాని మనదేశంలో ఒక్క బిర్లాల విషయంలోనే ఇంత కాయకాశగా విద్యుత్తు క్షి వర మాత్ర ప్రభుత్వం అంగీకరించింది.

ఇదివరకే యు. పి. ప్రభుత్వం రిహాండ్ విద్యుత్ కేంద్రం నుండి బిర్లాలకు చెందిన హిందూస్తాన్ ఆల్యూమినియమ్ ఫాక్టరీకి ఇంత చౌకగాను విద్యుత్తు క్షి సరఫరా చేయడానికి 25 సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకొంది. ఇందువలన రాష్ట్రానికి విద్యుత్తు క్షికిపోయకు సంవత్సరానికి 48 లక్షలు నష్టం వస్తూంది.

ఇప్పుడీ కొత్త ఒప్పందంద్వారా రాష్ట్రానికి విద్యుత్తు క్షి బోడ్డు మరింతనష్టానికి గురికాక తప్పదు—దీనిగా తీయవలసి ఉండుండి ఈ ప్యాకరీకి 55 000 కిలోవాట్లవిద్యుత్తు క్షిని కిలోవాట్ 6 నయాపైసలకి యివ్వడానికి, యు.పి ప్రభుత్వం నిర్ణయించడంకోసాట్ విద్యుత్తు క్షి ఉత్పత్తి ఖర్చు తీసుకుంటే సైయా దుం కూడా బోడ్డు తీసుకుంటే పెట్టి పెట్టుబడిపై 10 శాతం రాబడి తీయాలనే ప్రభుత్వ వ్యాపకు దుణం కూడా యివ్వలేదంది.

కాని బిర్లాలకు కావలసినంత విద్యుత్తు క్షి యివ్వాలని లోపున వత్తిడిచేసి, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ఆ నష్టాన్ని రుద్దడంపట్ల ప్రజలు ఆగ్రహంతో వున్నారని వ్యక్తం.

ఇది కాకపోతే కొట్టి గద్దలకు వేసేదానం కాకపోతే మరేమిటి?

ఇది గాంధీగారు చెప్పిన దరిద్రనారాయణులను ఉద్ధరించడమా? లేక కోటీశ్వరులనే ఆధునిక "దరిద్రనారాయణులుగా" తయారుచేయడమా? కాంగ్రెస్ పాలకులే చెప్పాలి?

లేఖలు

ప్రావిడెంటు ఫండ్ ఆఫీసులో జాప్యం

ఆర్యా,

నేను ఒక బిస్కట్టు కంపెనీలో పని చేస్తూ ప్రావిడెంటు ఫండునకు డబ్బు గీకు తూలూకా నెల్లూరునగరం, ముక్కొల్లు పాడు, తూర్పు దిగవల్లి బంకుకు సాగుదార్ల నభ జరుగుతుంది.

* * *

అక్టోబరు 28 వ తేదీ రాత్రి మూజీపీతు తాలూకా రేపల్లెలో బహిరంగసభ జరుగు తుంది.

* * *

అక్టోబరు 29 ఉదయం మూజీపీతు తాలూకా తుమ్మలూరు బంకుకు సాగుదార్ల సభ జరుగుతుంది.

* * *

అక్టోబరు 29 వ తేదీ రాత్రి తాడూరు తాలూకా పోరవరంలో బహిరంగసభ జరుగు తుంది.

* * *

అక్టోబరు 30 వ తేదీ ఉదయం చిదుపూడి తాలూకా వసులండ బంకుకు సాగుదార్ల సభ జరుగుతుంది.

* * *

అక్టోబరు 30 వ తేదీ రాత్రి మూజీపీడు తాలూకా గుడిపాడులో బహిరంగ సభ జరు

నెల్లూరు, గూడూరు సెక్షన్ల మధ్య రైలు మార్గాలకు గండ్లు

వేరు మార్గాలకు రైళ్ళు మళ్ళింపు

హైదరాబాద్, అక్టోబరు 23

గతరాత్రి కుంభవృష్టిగా వర్షం కురిసినందువల్ల నెల్లూరు గూడూరు సెక్షన్లమధ్య అనేక ప్రాంతాలలో రైలుమార్గాలకు గండ్లు పడ్డాయని దక్షిణమధ్యరైల్వే అధికారులు నేడు ప్రకటించారు.

కొన్ని రైళ్ళు మార్గమధ్యంలో విరిచి పోయాయని, కొన్నింటిని ఎద్దుచేయడం జరిగిందని అధికారులు తెలియజేస్తున్నారు.

నవరాత్రి వైభవ్ ఎక్స్‌ప్రెస్, మెయిల్ బళ్ళను నెల్లూరు గూడూరు సెక్షన్లకు చెందిన మరొక మార్గం మీదుగా నడిపిస్తున్నారు.

నెంబరు 78 విజయవాడ మద్రాసు పాసింజర్ రానివ్వలేదు. నెం. 80 విజయవాడ రేపేగుంట ప్యాసింజర్లు నేటి నిత్రగుంట వద్ద ఆగిపోయాయి.

నెల్లూరు పల్లపు ప్రాంతాలు జలమయం

నెల్లూరులోని పల్లపు ప్రాంతాలన్నీ గత బుధవారం నుంచి బుడుతున్న వర్షాలవల్ల జలమయ మవరంవల్ల అనేకవేలమంది విరా శ్రయులయ్యారు.

20 మంది వివసిస్తున్న ఒకయిల్లు కూలి పోయింది. కాని ఆ సమయంలో ఎవరక్కడా ఆ యిండ్లో లేరు.

బుగ్గేరు నదిలో కొట్టుకుపోయిన కారు

బుగ్గేరునదికి వరదలు రాగా రావడంవల్ల రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసరుకు చెందిన ఒకకారు వరదలో కొట్టుకు పోయింది.

నమ్మదగిన ప్రాంతాలలోవున్న రెండు కార్లను ఇతర్ల-భాగీచేయమని విజ్ఞప్తిచేశాయి.

మద్రాసులో వరద బాధితులకు రు. 5 వేలు

ముఖ్యమంత్రి వరదవల్ల విశాఖయిలైన వారికి ముఖ్యమంత్రి విడినుంచి ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి మ. [illegible] మద్రాసు మేయరుకు అందజేశారు.

ఉటకాపూరులో వర్యటిస్తున్న ముఖ్య మంత్రి తన వర్యటను రద్దుచేసుకుని మద్రాసుకు చేరుకున్నారు.

వెల్లింగ్టన్ ఆరోపణల దర్యాప్తు పరిశీలనాంశాలు

కేరళ ప్రభుత్వం ప్రకటన

తిరువనంతపురం, అక్టోబరు 23

కేరళ మాజీ ఆరోగ్యమంత్రి శ్రీ వి. వెల్లింగ్టన్‌పై వచ్చిన ఆరోపణల దర్యాప్తు పరిశీలనాంశాలను కేరళ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

శ్రీ వి. వెల్లింగ్టన్‌పైన, ఇతర మంత్రులపైన వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి పార్లమెంటు సభ్యులు శ్రీ ఎ.ఎన్. ముల్లాను నియమించిన సంగతి పాఠకులకు విదితమే.

ఈ విషయంపై ఏర్పాటు చేయబడిన కాసనసభ పబ్లిక్ కమిటీ సమర్పించిన ఒక తాలి కానునుపరించి ప్రభుత్వం ఎరిశీల నాంశాలను ప్రకటించింది.

కేరళ ప్రభుత్వం ప్రకటించిన పరిశీలనాంశాలలో ఈ క్రింది 12 ఆరోణలు చేయబడ్డాయి

1. రాష్ట్రంలోని వైద్య కళాశాలనుంచి విద్యార్థుల్ని బదిలీ చేయడంలో తీవ్రమైన అవకతవకలు.

2. తిరుమలై దేవస్వామి వైద్యకళాశాల నుంచి విద్యార్థుల్ని ప్రభుత్వ వైద్య కళాశాలకు బదిలీ చేయడంలో తీవ్ర అవకతవకలు.

3. వైద్య కళాశాల నిర్మించి విద్యాసంవత్సరాలలోను, ప్రమోషన్ల విషయంలోనూ తీవ్ర అవకతవకలు.

4. వైద్య సర్వీసుల కాపు చెందిన డాక్టర్ల, ఇతర ఉద్యోగుల నియామకం, ప్రమోషన్ల నిషయంలో తీవ్ర అవకతవకలు.

5. రాష్ట్రంలోని ఆసుపత్రులకు మందులు కొనడంలో తీవ్రమైన అవినీతి దర్యాప్తు, అవకతవకలు.

6. ఆరోగ్య కాపరకు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ కాపకు చెందిన విద్యాసంస్థల నిర్మాణ విషయంపై కాంట్రాక్టు ఇవ్వడంలో తీవ్రమైన అవినీతి, అవకతవకలు.

7. ఆరోగ్య సర్వీసు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ కాపలకు సంబంధించిన వస్తువుల కొనుగోలు విషయంలో తీవ్రమైన అవకతవకలు, అవినీతి దర్యాప్తు.

8. నగర అభివృద్ధిట్రస్టు ఏర్పరచిన క్రింద ఒకప్లాటు సంపాదించడంలోను, తిరువనంతపురంలో భవన నిర్మాణానికి ఓడుపు పమకొర్చుకోవడంలోను ఆరోగ్యమంత్రి చేసిన తీవ్రమైన అవినీతి దర్యాప్తు.

9. ఆస్తులు స్వాధీనం చేసుకోవడంలో ఆరోగ్యమంత్రి ఆయన కుటుంబ సభ్యులు ఇతర బంధువులు అవలంబించిన తీవ్రమైన అవినీతి దర్యాప్తు.

10. 'తొజిలాలీ' పత్రికకు ప్రకటనలు పంపాదించడంలోనూ, కర్షకతొజిలాలీపార్టీకి విరాలు సమకూర్చడంలోను, ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగపర్చడం.

11. ఆరోగ్యమంత్రి వి. ఏ. (వెల్లింగ్టన్ సోదరుడు) ఇతర బంధువులు, పార్టీ వహా తరులు, వ్యేహితులు మంత్రి ఆనుమతితో డబ్బు వసూలు చేయడం.

12. ఇతర అవినీతి దర్యాప్తు.

సంగ్రామ పరిషత్‌తో చర్చలు జరపడానికి ప్రధాని అంగీకారం

గౌహతి, అక్టోబరు 23

అస్సాంలో రెండవ నూనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు సమస్యపై సంగ్రామ పరిషత్ ప్రతినిధి బృందంతో చర్చలు జరపడానికి అంగీకరిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చారిహోకు ఒక వర్తమానం పంపారు.

చర్చలు ఈ నెల 26 వ తేదీన జరుగుతాయి.

అడిషనల్ జడ్జిగా శ్రీ పి. శ్రీరాములు ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, అక్టోబరు 23

రాష్ట్ర హైకోర్టు అడిషనల్ జడ్జిగా నియమితులైన శ్రీ పి శ్రీరాములు నేడు ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్. కొండయ్య ప్రమాణ స్వీకారం చేయించారు.

మైసూర్ గవర్నర్‌గా శ్రీ ధర్మవీర ప్రమాణ స్వీకారం

బెంగుళూరు, అక్టోబరు 23

మైసూర్ గవర్నర్‌గా శ్రీ ధర్మవీర నేడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ ఎం. సూర్యారావు మృతి

హైదరాబాద్ అక్టోబర్ 23

శ్రీ ఎం. సూర్యారావు నేడు హైదరాబాద్‌లో మరణించారు.

శ్రీ సూర్యారావు రాష్ట్ర కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా పనిచేసి రిటైర్ అయ్యారు.

ఈయన మద్రాసు మాజీ గవర్నర్ శ్రీ కె. వి. రెడ్డినాయుడు అల్లుడు.

శ్రీ సూర్యారావుకు భార్య, ఇద్దరు కుమారులు వున్నారు.

విషమించిన పెరుమాన్ పరిస్థితి

అమృతసర్, అక్టోబరు 23

సంతాపంలో పండితులను నిరసనం చేయాలని కోరుతూ, శ్రీ దర్శన్‌సింగ్ పెరుమాన్ చేస్తున్న నిరహారదీక్ష నేటికి 70 వరోజుకు చేరుకుంది.

ఆయన చాలావుగా అవస్మారక స్థితిలో వున్నారని వి. కె. ఆనుపతి అధికారులు తెలియజేశాయి.

అయన గతరాత్రి మూత్రాన్ని విసర్జించక పోయారని ఆసుపత్రిసూపరింటెండెంటు డాక్టర్ మాన్‌సింగ్ తెలియజేశారు.

శ్రీ పెరుమాన్‌ను కర్ఫ్యుకోవడానికి అనుమతి అధికారులు ఎవరినీ అనుమతించలేదు.

అమృతసర్‌లోను, పరిసరప్రాంతాలలోను కట్టుదిట్టంగా భద్రతా చర్యలు ఏర్పాటుచేయబడ్డాయి. అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద సాయుధ బలగాలు ఏర్పాటు చేయబడ్డాయి.

సోవియట్ యూనియన్‌చే "కాస్మాస్ - 305" ప్రయోగం

మాస్కో, అక్టోబరు 23

సోవియట్ యూనియన్ నేడు కాస్మాస్ 305 అనే ఒక ఉన్నతోపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రయోగించింది. అది భూమిచుట్టూ ఒకసారి ప్రదక్షిణం చేసిన అనంతరం తిరిగి భూమికి రప్పించింది.

అంతరిక్ష వేదిక ఏర్పాటు ప్రయత్నంలో ఒక భాగంగా దీనిని ప్రయోగించడం జరిగిందని భావిస్తున్నారు.

ప్రధానితో రామ్ సుభాగ్‌సింగ్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 23

రైల్వేశాఖ మంత్రి రామ్ సుభాగ్ సింగ్ యీ రోజు సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొన్నారు.

గత 24 గంటలలో యిది రెండవ సమావేశం. చర్చల వివరాలు వెల్లడించడానికి రామ్‌సుభాగ్‌సింగ్ నిరాకరించాడు. ప్రధాని విజ్ఞప్తి మీరకు ఆయన వెళ్ళినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్ నాయకులతో శ్రీ గుజ్రాల్ చర్చలు

శ్రీనగర్, అక్టోబరు 24

కేంద్ర సమాచారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్, మాజీ కాశ్మీర్ కాంగ్రెస్ అధ్యక్షులు మీర్ ఖాశీమ్‌ను, గిరిధరలాల్ డోగ్రాను వేర్వేరుగా కలుసుకున్నారు.

కాశ్మీర్ ముఖ్యమంత్రి జి ఎమ్. సాదిక్ మీర్‌ఖాశీమ్ మధ్యవర్గం అభిప్రాయ భేదాలను తొలగించడానికి శ్రీ గుజ్రాల్ ప్రయత్నిస్తున్నారు. ఇదివర్గాల వారు మనస్పర్ధలు విజనాడి ఐక్యతతో పనిచేయాలని ప్రధాని ఆశిస్తున్నారని, ఈ విషయమే గుజ్రాల్ ఇరువర్గాల వారికి నచ్చచెప్పారని తెలుస్తోంది

కాశ్మీర్ ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై శ్రీ గుజ్రాల్ మాజీ రాష్ట్ర ప్రధాన మంత్రి బక్షీ గులాం మహ్మద్‌తో కూడా చర్చలు జరిపారు.

ఆర్థిక అసమానతలను నివారించాలని శ్రీ గిరి

న్యూఢిల్లీ, అక్టోబరు 23

మానవుని బుద్ధి కుశలత చంద్రునిపైకి రాకెట్ను ముందంజ వేయించగలిగింది. అయితే, దనిక, పేద దేశాల మధ్య అసమానత్వాన్ని పూర్తిగాదానికి మానవుడు దర్శక్యం ప్రదర్శిస్తున్నాడు. ధన్యుని ఉయించడం, ప్రపంచంలోని సర్వ ప్రజల జీవితం మెరుగుపడాలని చేసే హోరాటంలో ఓడిపోనడం నవ నాగరిక కతకే అవమానం" అని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నేడిక్కడ చెప్పారు.

రేపు జరుగనున్న ఐ రా.స. దినోత్సవం సందర్భంగా ఆయన రేడియోలో ప్రసంగిస్తూ పై విషయం చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు:

ప్రయోజనాలను కలిగించేందుకు, యితరులు ఆకలిగొనిడిగి వుండేటట్లు చేయడానికి కొనసాగుతున్న ప్రమాదకరమైన ఆయుధ పోటీని సాగిపోనీయగూడదు.

శక్తి, వనరులన్న దేశాలు ఐ రా.సను బలవత్తరం చేయడానికి దార్శనతను తమతను తుసన్నంచారపై వుంచవోవాలి బలహీన లకు బలవంతులు సహాయం చేయడం, క్రియాశీలమైన పరస్పర సహకారం, భాగస్వామ్యం. ప్రమోషనం ప్రాతిపదికపై మానవ సమాజాన్ని సృష్టించడానికి అందరు ప్రయత్నంచడం నైతికంగా చేయవలసిన పనియేకాదు, కీలకమైన ఆర్థిక బంధంగా బాధ్యత.

వివాదాల ఎరిష్కారానికి ఉదారభావం, పరస్పరం వద్దనాలు, మహోన్నత మానవ విలువలపై విశ్వాసం వుండాలి. మనం కష్టకాలాల్లో జీవిస్తున్నాం. మానవసమస్య లను మానవతాదృక్పథంలోనే పరిష్కరించాలి.

వటుతరమైన, నరివర్తనా ప్రపంచనాలు అనేక దేశాలను తుడిచి పెడుతున్నాయి. ధార్మిక్యం అనేది ఒక వ్యక్తి మాత్రమేనని, దానిని వినారించవచ్చునన్న విశ్వాసం కలుగుతున్నది.

శాంతి, స్వాతంత్ర్యం, ఆర్థిక, సామాజిక న్యాయాలకొరకు ప్రపంచంలో కనివిని యెరుగని ఎయత్నాలు జరుగుతున్నాయి. ఇదే భవిష్యత్తుకు బాట. ఈ ప్రయత్నాలు సఫలం కావాలి."

అస్సాం తేయాకు కార్మికులకు అదనపు వేతనాలు

షిల్లాంగ్, అక్టోబరు 23

అస్సాం తేయాకు పరిశ్రమ యజమానులు వర్కర్లకు, ప్రతిపక్ష ప్రతినిధులకు మధ్య జరిగిన త్రైపాక్షిక సమావేశంలో కుదిరిన ఒప్పందం ఫలితంగా తేయాకు కార్మికులకు ఏటా అదనంగా రు. 4 కోట్లు లాభం చేకూరుతుంది.

ఏకగ్రీవంగా కుదిరిన ఈ ఒప్పందంవల్ల 758 టీ తోటలలో పనిచేస్తున్న 4 లక్షల మంది కార్మికులకు లాభం చేకూర గలదని అస్సాం ఆర్థిక, కార్మిక మంత్రి శ్రీ కె. పి. త్రిపాఠి నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఒప్పందం ఫలితంగా కార్మికులకు డి. ఏ. కూడా పెంచబడుతుంది. ప్రస్తుతం పనిలో వున్నవారిని యాదృచ్ఛికంగా కొనసాగించడానికి నిర్ణయించారు.

ప్రభుత్వాన్ని సమర్థించను: శ్రీమతి తారకేశ్వరీసిన్హా ప్రకటన

బొంబాయి అక్టోబరు 23

దేశాన్ని అవమానం పాల్జేసినందుకు పబ్లిక్ సమస్యపై వచ్చే పార్లమెంటు సమావేశంలో తానుప్రతిపక్షాన్ని ఐక్యపర్చలోన ప్రాపంచిం ప్రభుత్వాన్ని సమర్థించబోనని శ్రీమతి తారాకేశ్వరీసిన్హా నేడిక్కడ ప్రకటించారు.

శ్రీమతి తారకేశ్వరీ సిన్హా ఒక సమావేశంలో భారత విదేశాంగ విధానంపై విమర్శిస్తూ పై విషయాన్ని తెలియ జేశారు.

రాబట్‌లో భారత్‌కు జరిగిన అవమానానికి దానికి తాలూకా ఇండియ సాగుదార్ల సంఘం ఏర్పాట్లు చేస్తుంది.

ఎ. ఐ. సి. సి. పై రిక్విజిషన్

అస్సాం, హర్యానా, పంజాబ్‌ల్లో అత్యధిక సభ్యులు సంతకాలు

ప్రత్యేక సమావేశానికై బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 23

సత్వరమే ఎ ఐ. సి. సి. సమావేశం ఏర్పాటుచేయాలని అస్సాం, పంజాబ్, హర్యానా రాష్ట్రాలలోని అత్యధిక ఎ. ఐ. సి. సి. సభ్యులు రిక్విజిషన్‌పై సంతకాలు చేశారు. మరికొన్ని రాష్ట్రాలలో సంతకాలసేకరణ జరుగుతున్నది.

కాంగ్రెస్ కొత్త అధ్యక్షుణ్ణి ఎన్నుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, ఎ. ఐ. సి. సి. ఏర్పాటుకు తగు విధంగా చర్యలు తీసుకొంటున్నామనీ కొత్త అధ్యక్షుని ఎన్నిక వాయిదా ఏ పరిస్థితిలో జరగదనీ, రిక్విజిషనిస్టులకు సంబంధించిన ఒక ప్రతినిధి యిక్కడ చెప్పారు.

కొత్త అధ్యక్షుణ్ణి ఎన్నిక చేసేందుకు ఎ. ఐ. సి. సి. సమావేశం ఏర్పాటు చేయాలన్న ప్రయత్నం సజావుగా సాగుతున్నదని యీ ప్రతినిధి తెలిపాడు. యిలా వుండగా ఎ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశం వెంటనే జరపాలని కోరుతూ బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తీర్మానం చేసింది.

ఎన్నిక పెంపత్సరం వరకు వాయిదా వేయాలని హరిద్వార్‌లో కాంగ్రెస్‌పార్టీ విస్తృత సమావేశం నిర్ణయించినట్లుగా కొంతమంది అభ్యంతరాలు వేవనెత్తడాన్ని విస్తృత సమావేశం నిర్ణయానికి విముద్ధంగా ఎ. ఐ. సి. సి. నిర్ణయం చేయగూడదన్న వాదనలను ఆయన ప్రస్తావించారు.

1963 ఏప్రిల్, మే మాసాలలో విడుదల చేయబడిన కాంగ్రెస్ బులెటిన్‌ను ఉటంకిస్తూ ఎన్నిక వాయిదా వేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలియజేశారు. విస్తృత సమావేశంగాని, ఎ. ఐ. సి. సి. గాని కాదని, 1963 ఏప్రిల్ 28 న కాంగ్రెసు కార్యవర్గంలో నిర్ణయించబడిందని అన్నారు.

కార్యవర్గం పై నిర్ణయం చేసిన దృష్ట్యా ఎవ్వరూ గందరగోళ పడనవసరం లేదని అన్నారు.

పంజాబ్, హర్యానాలలో

చండీఘర్, అక్టోబరు 23

సత్వరమే ఎ. ఐ. సి. సి సమావేశం ఏర్పాటుచేయాలన్న ప్రయత్నానికి పంజాబ్, హర్యానా రాష్ట్రాలకాంగ్రెసులోని అత్యధిక ఎ. ఐ. సి. సి. సభ్యులు మద్దతు యిస్తున్నారని పంకాబ్, హర్యానాల ప్రదేశ్ కాంగ్రెసకమిటీ ప్రధాన కార్యదర్శులు నేడు తెలిపారు.

చండీఘర్‌లోని 21 మంది ఎ. ఐ. సి. సి. సభ్యులలో 17 మంది రిక్విజిషన్‌పై సంతకాలు చేశారనీ, మరో ముగ్గురు త్వరలో సంతకాలు చేయగలరని పంకాబ్ పి. ప్రధాన కార్యదర్శి హన్సరాజ్‌భగత్ చెప్పారు.

హర్యానాలోని 12 మంది ఎ. ఐ. సి. సి. సభ్యులలో 10 మంది సంతకాలు చేశారని హర్యానా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బనారసీదాస్ గుప్తా చెప్పారు.

కాంగ్రెస్ పునర్వ్యవస్థీకరణ వుండి, ప్రధానికి పూర్తి సహకారం యిస్తే ప్రధాని తయారుచేసిన ప్రగతిశీల ఆర్థిక విధానాలు అమలుపరచడంవీలవుతుంది భగవత్ ఝా ఆజాద్ అన్నారు.

నిండికేట్ తన అధ్యుపుల్లాల పేపీ కార్యక్రమాన్ని వదులుకోవాలని అన్నాడు.

ప్రధానికి హర్యానా కాంగ్రెస్ పూర్తి సహకారం యిస్తుందని అన్నారు.

11 మంది అస్సాం సభ్యుల మద్దతు

అస్సాంలోని 21 మంది ఎ. ఐ. సి. సి. సభ్యులలో 11 మంది రిక్విజిషన్ నోటీసుపై సంతకాలుచేసినట్లు అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు శరత్‌చంద్రసిన్హా వారి వారికి చెప్పారు.

వజూ భాయ్ షా విచారం

అహమ్మదాబాద్, అక్టోబర్ 23

ప్రధాని అనుయాయులు ప్రయత్నాలవల్ల గుజరాత్ కాంగ్రెస్ వాదులు తీవ్ర విచారాన్ని వెల్లడిస్తున్నారని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వజూభాయ్ షా వేడిక్కడ తన్నారు.

ఆహార కార్పొరేషన్ విపరీత వైఖరి

ఫ్లోర్ మిల్లర్ల సంఘ అధ్యక్షుని విమర్శ

హైదరాబాద్, అక్టోబరు 24

తమ వెంబాటి కోటాల్లో చెప్పకోయిన గోధుమను తీసుకోవలసిందిగా భారత ఆహార కార్పొరేషన్ వత్తిడి చేస్తున్నదని భారత రోలర్ ఫ్లోమిల్లర్స్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎం. సుబ్బరాయం, ఎం. పి. గట్టిగా విమర్శించారు.

పూర్తిగా విషమయోగికి తగనటువంటి గోధుమను తీసుకోవలసిందిగా ఆహార కార్పొరేషన్ అధికారులు పట్టుబడుతున్నారని, ఆ గోధుమను వాడినప్పుడు మిల్లర్లు కష్టనష్టాలకారని ఆయన చెప్పాయ.

ఆంధ్రప్రదేశ్‌లోని ఫ్లోర్‌మిల్లర్ల ప్రతినిధుల బృందం శ్రీ సుబ్బరాయం విన్న ఇక్కడి వార్తా గోష్ఠిలో ఆ చెడురకం గోధుమలను చూపించారు.

ధారణీయానికి ఎగుమతి చేస్తున్న గోధుమల స్టాకింగ్, స్టోరేజీ సౌకర్యాలను పరిశీలించేందుకు ఇటీవల అమెరికాలో పర్యటించి వచ్చిన శ్రీ సుబ్బరాయం, అమెరికాలో ఎగుమతి దశలో గోధుమలు మేలి రకంగానే వుంటున్నాయన్నారు. అయితే దురదృష్టవశాత్తు దిగుమతిలో లోపాలు. ఆహార కార్పొరేషన్‌కు మంచి స్టోరేజి సౌకర్యాలు లేనందున ఆ గోధుమలు చెడి పోయి, వినియోగానికి పనికిరాకుండా పోతున్నాయన్నారు. అటువంటి గోధుమలను పశువుల ఆహారంగా మార్చాలన్నారు.

ఆ చెడు రకం గోధుమలను తీసుకోవాలని మిల్లర్లపై ఆహార కార్పొరేషన్ వత్తిడి పెట్టడం విచారకరమైనదని, వినియోగదారుల ప్రయోజనాలకోసం ఆహార కార్పొరేషన్ చెలగాటి మాడుతున్నదని ఆయన ఆన్నారు. అయితే ఆ గోధుమలను మిల్లర్లు తీసుకున్నవ్యటికీ వాటిని వారి యిండ తమ గోడౌన్‌లో విల్వ వుంచుతున్నారని చెప్పాయ. అందువల్ల వారు గణనీయమైన నష్టాలకు గురికావలసి వస్తున్నదన్నాయ. ఆహార కార్పొరేషన్ విచరిత వైఖరిని తృప్తిపరచడానికి తాము నష్టాలను భరించలేరని ఆయన చెప్పాయ.

ఈ ప్రతినిధివర్గం విన్న వాయంత్రం రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి శ్రీ ఎ. నంజీవరెడ్డిని కలుసుకొని మిల్లర్ల ప్రయోజనాల దృష్ట్యా కొనసాగించవలసిందిగా కోరారు.

27 న జూనియర్ మంత్రుల సమావేశం ప్రధానిచే ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 24

కేంద్ర మంత్రిమండలంలోని జూనియర్ మంత్రుల సమావేశాన్ని ఈ నెల 27 వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఏర్పాటు చేసినట్లు తెలియవచ్చింది

మంత్రివర్గంలోని స్టేట్ మంత్రులు, డిప్యూటీ మంత్రులు అందరికీ ఆహ్వానాలు పంపబడినవి.

విద్యాసంస్థల్లో పరీక్షల నిర్వహణ పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 23

పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించే పద్ధతి ఆయా రాష్ట్రాలలో పునర్వ్యవస్థీకరించబడిందని, మరి ఆయా రాష్ట్రాలలో ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.

జాతీయ విద్యాపరిశోధనాసంస్థ సహకారంతో ఈ అయా రాష్ట్రాలు రెండు సంవత్సరాలలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తాయి.

విశ్వవిద్యాలయాలుగూడా పరీక్షలు నిర్వహించే పద్ధతిని మార్చుచేస్తున్నాయి వ్యవసాయం, ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయాలు గాక బనారస్, ధార్వీ, గౌహతి, గుజరాత్, కాదవపూర్, ప్రెసూర్, పర్దార్‌పటేల్ విశ్వవిద్యాలయాలు తమ ప్రయత్నాలను పూర్తి చేశాయి.

బరిస్సా ప్రభుత్వంపై జన కాంగ్రెసు శాసన సభ్యుల విమర్శ

భువనేశ్వర్, అక్టోబరు 24

మంత్రివర్గంలో తమకు తగినంత ప్రాతినిధ్యం ఇవ్వాలన్న తమ డిమాండును స్వతంత్రపార్టీ అధినేతలు మిగతా ప్రభుత్వం లక్ష్యపెట్టనందుకు జనకాంగ్రెసు శాసనసభ్యులు చెందిన ఆసంతృప్తిని వ్యక్తం చేశారు.

ఈ శాసనసభ్యులలో గిరిజన, గ్రామీణ పంచేసు డిప్యూటీ మంత్రి శ్రీ మన్ మోహన్ తుడూ, ఆదివాసీ, హరిజన్ కార్యాచరణ కమిటీ కన్వీనర్, శ్రీ సుబుదేవ్ ఉన్నారు. తమ కోర్కెలను అనుసరించే విషయంలో నాయకత్వం ఎట్టి ఎట్టని వైఖరి దృష్ట్యా కాంగ్రెసు పునర్వ్యవస్థీకరణ కమిటీ ఇక స్వతంత్ర-జనకాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వ నాయకత్వము వర్ధిల్లవలదని వారు చెప్పారు.

ఆదివాసులు, హరిజనుల సమస్యలతో ఇంకా ఆటలాడవలదని వారు నాయకత్వాన్ని హెచ్చరించారు.

నూజివీడులో మహిళల సత్యాగ్రహం

నూజివీడు, అక్టోబరు 23

నూజివీడు తాలూకా హనుమంతుగూడెం గ్రామంనుండి 36 మంది వ్యవసాయ కార్మికమహిళలు, శ్రీమతి కపాల కమలమ్మ నాయకత్వాన నేడు తాసిల్దార్ కార్యాలయం వద్ద పికెటింగ్ జరిపారు. పోలీసు దాష్టీకాలందరినీ నిర్బంధంలో వుంచి సాయంకాలం విడుదల చేశారు.

అక్టోబరు 22 వ తేదీన రమణక్కపేట గ్రామంనుండివచ్చిన 35 మంది మహిళా సంఘ సాగుదార్లు అమలాపురం మున్సబు, నంబూరి నాగమ్మ నాయకత్వాన నూజివీడు తాసిల్దార్ కార్యాలయం వద్ద పికెటింగ్ జరిపారు. పోలీసులు అందరినీ అరెస్టుచేసి సాయంకాలం విడుదల చేశారు.

23 వ చింతలపూడి మహిళాదినం సభ్యులు గ్రహంలో పాల్గొన్నది. సోమవారం నుండి పెద్ద ఎత్తున సామూహిక సత్యాగ్రహం జరపడానికి తాలూకా ఇండియ సాగుదార్ల సంఘం ఏర్పాట్లు చేస్తుంది.

ప్రభుత్వ ప్రకటన

1969 నవంబరు నెల వేలం ప్రోగ్రాం

1. తేదీ, సమయం :	3 నవంబరు 1969 ఉదయం 10-00 గంటలకు
వేలం స్థలము :	సెంట్రల్ వేర్‌హౌజ్ డిపో, తెహ్రా రోడ్.
స్టోర్స్ :	4 టన్నుల లారీ 4 × 4 G S W / W పి.డబ్ల్యు.డి. హారి 50 నెంబర్లు, మోటరింగు ఆర్మీ వెహికల్స్.
2. తేదీ, సమయం :	18 నవంబరు 1969 ఉదయం 11.00 గంటలకు
వేలం స్థలము :	సెంట్రల్ ఆర్టిలెన్స్ డిపో - ముంబై, బొంబాయి.
స్టోర్స్ :	1) వీల్ డిస్క్ - 268 నెంబర్లు 2) కవర్ న్యూమాటిక్ - 61 నెంబర్లు 3) కవర్ న్యూమాటిక్ టి. 1050 - 22 - 94 నెంబర్లు 4) మోటారు సైకిల్ ట్రైర్స్ న్యూమాటిక్ 3.25 × 19 - 4000 నెంబర్లు 5) రబ్బర్ షీట్ కాన్వాస్ ఇన్‌పరమర్ 7,500 మీటర్లు 6) హూప్స్ వెల్డింగ్ రెసిస్టింగ్ - 5000 మీటర్లు 7) ట్యూబ్ ఇన్నర్ - 1196 నెంబర్లు 8) వైర్ న్యూ - 70 నెంబర్లు 9) వీల్ డిస్క్ - B / L 600 - 20 ఆఫ్‌సెట్ 4 - 5/8" డిష్ 4½" - 2612 నెంబర్లు 10) వీల్ డిస్క్ - B / L 600 - 20 ఆఫ్‌సెట్ 1.3/8" డిష్ 1.0"(డిబైడెడ్ రైమ్) 9643 నెంబర్లు
3. తేదీ, సమయం :	14 నవంబరు 1969 ఉదయం 11.00 గంటలకు
వేలం స్థలము :	కంట్రోలర్ ఆఫ్ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ ప్రివెంటివ్ డివిజన్, పెర్‌సోవా (బోర్డర్) బొంబాయి.
స్టోర్స్ :	ఉచెల్ స్ట్రక్చర్‌లోవున్న మెకానైజ్డ్ వైలింగ్ షెడ్ "ALTHASEER"
4 తేదీ, సమయం :	21 నవంబరు 1969 ఉదయం 10.00 గంటలకు
వేలం స్థలము :	సెంట్రల్ ఆర్టిలెన్స్ డిపో, తెహ్రాన్ రైడింగ్.
స్టోర్స్ :	యం. టి. స్పేర్స్ (ఎక్కువ మొత్తంగా)
5. తేదీ, సమయం :	25 నవంబరు 1969 ఉదయం 10.00 గంటలకు
వేలం స్థలము :	చీఫ్ ఎంజినీర్, ఇంజనీర్, గవర్నమెంట్ ఆఫ్ గోవా, డమన్ & డయ్యూ. పనజి, గోవా.
స్టోర్స్ :	కాపిటర్ అస్సెట్స్ / జనరేటింగ్ సెట్స్ & స్పేర్స్ 7 నంబర్లు.
పై 1§ వేలం వేయువారు :	మెస్సర్స్ ఆర్. యన్. క్రావెన్ సన్ అండ్ కంపెనీ: గాడిటీల్లా, నాసిక్‌రోడ్ పోస్టు, నాసిక్; ద్రాంబీలు (1) 7/10 టొటాలా బర్లింగ్, హరియాన్ సర్కిల్ పోర్టు, బొంబాయి వరియు (2) 828 బి దస్తూర్ మెహర్‌రోడ్, పూనా.1.
పై 2, 3, 4 & 5 తేదీ వేలం వేయువారు :	మెస్సర్స్ కంకర్ రామచంద్ర అండ్ బ్రదర్స్, 128, మహాత్మాగాంధీ రోడ్, పూనా.1. ద్రాంబీ 40 ప్రాస్పెక్ట్ చాంబర్స్ ఎక్స్, డాడి ఎన్. రోడ్, పోర్టు, బొంబాయి.1.

పై వేలం ప్రోగ్రాము ఎట్టి కారణముల తెలియకనే రద్దు వరవ వచ్చును / మార్పు చేయవచ్చును.

అమ్మకమునకు సంబంధించిన వరతులు, లొకేషన్స్ మొదలగువని వేలంకు సంబంధించిన కేటలాగులు పైన తెలియపరచిన ఆ యా వేలం వేయు వారివద్ద లభించును.

డైరెక్టరేట్ ఆఫ్ సప్లయీస్ & డిస్పోజల్స్,
పట్ట బిల్డింగ్, గ్రహంరోడ్,
బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1

davp 69/3 9

ఎదిగే పిల్లలకు
అడుగు వేయగానే
పాదాలకు సదుపాయంగా
హాయిగా ఉండాలి
బాటా పోళ్ళు - ఎదిగే పిల్లల పాదాలకు సదుపాయంగా వుండాలని ప్రత్యేకంగా డిజైన్ చేసినవి. నడుస్తుంటే బాగా పట్టు దొరికి, పదుపాటంగా వుండేలా ప్రత్యేకంగా తయారుచేసారు. వాటిపేపాటి. వ్రేళ్ళకు ఇరుగ్గా లేకుండా, మడమలకు పట్టి వుంటాయి. సోలు గట్టిగా వుండదు గనుక సులభంగా సునాయాసంగా నడవగ

పాకిస్తాన్‌కు సోషలిస్టు తరహా ఆర్థిక వ్యవస్థ : ముజిబుర్ రెహ్మాన్ డిమాండ్

ఢాకా, అక్టోబరు 24

పాకిస్తాన్‌ను సోషలిస్టు తరహా ఆర్థిక వ్యవస్థ కావాలని తూర్పు పాకిస్తాన్ అవామీ లీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రెహ్మాన్ చెప్పాడు.

ఢాకాలో నూతన కార్మిక సంఘానికి వందేళం పలుకుతూ, పాకిస్తాన్‌లోని ఆర్థిక, రాజకీయ పరిస్థితిని రసీంబడానికి రెహ్మాన్ అరు అంశాల కార్యక్రమాన్ని ప్రకటించాడు. కరువు, వరదలు, విపత్తులన్నీ వలితంగా యీ సంవత్సరం ఆహారోత్పత్తి కొరత ఏర్పడటంవల్ల ఆయన ఆందోళనను వ్యక్తం చేశాడు.

శ్రీ రెహ్మాన్ తన ఆరు అంశాల కార్యక్రమంలో 25 లీగాల భూమిపున్న వైతులపై శిస్తు, యితర పన్నులు మినహాయించాలని, మిగులు భూములను భూమిలేని వేదలకు పంచాలని, సహకార వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టాలని, దీర్ఘకాలిక రుణాలు మంజూరుకు గ్రామాలలో వ్యవసాయ బ్యాంకులు నెలకొల్పాలని, జనసంరక్షణ కనీస ధర నిర్ణయించాలని, జనపనార పరిశ్రమను జాతీయం చేయాలని, వరదనివారణ చర్యలు తీసుకోవాలని సూచించాడు.

దేశంలో ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పడాలన్న పాకిస్తాన్ ప్రజల ఆకాంక్షను తూర్పు పాకిస్తాన్‌లోని రంగపూర్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రెహ్మాన్ పునరుద్ఘాటించారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి ప్రజలు ప్రజాప్రభుత్వానికి నోచుకోలేదని, వలితంగా అన్ని వర్గాల ప్రజలు బాధలకు లోనైనారని ఆయన చెప్పారు.

త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగవలసిన అవసరాన్ని, జాతీయ ప్రాతిపదికపై ప్రాంతీయ విద్వేషం పుడమనిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించాడు.

తూర్పు పాకిస్తాన్‌కు ప్రాంతీయ స్వయం పరిపాలన ప్రభుత్వ కావాలన్న ప్రజల కాంక్షను ఉద్ఘాటించాడు. గత 22 సంవత్సరాలుగా తూర్పు పాకిస్తాన్ ప్రజలు చిన్న చూపు చూశబడ్డారని, వారిని వలస వర్గంగా భావించబడ్డారని, వారిక నహింసాత్మక పరిగణింపబడుతున్నదని శ్రీ రెహ్మాన్ యాహ్యాఖాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.

దేశ జనాభాలో 82 శాతంగానున్న కార్మికులు, వ్యవసాయదారులు సమస్యలను బలవంతపు, వారు గత 22 సంవత్సరాలుగా వర్ధిల్లుతూ పాకిస్తాన్‌కు చెందిన 22 పెట్టుబడిదారులకే తర్కితంగా దోపిడీ గురౌతున్నారని ఆయన చెప్పాడు.

ఈ 22 పెట్టుబడిదారుల బృందం దేశ సంపదలో 80 శాతాన్ని అజమాయిషీ చేస్తున్నదని, జాతీయ సమగ్ర, మతం పేరుతో ప్రజలను దోచుకుంటున్నదని విమర్శించారు.

స్వయంపాలిత రాష్ట్రాలకొరకు డిమాండ్

తూర్పు పట్టిన పాకిస్తాన్‌ను చిన్నచిన్న స్వయంపాలిత రాష్ట్రాలుగా విభజించాలని పాకిస్తాన్ రాజకీయ నాయకులు కోరుతున్నారు. ఇందుకు జనాభా ప్రాతిపదికపై ఉనసభలో ప్రాతినిధ్యం పుండాలని తెలిపారు.

తూర్పు పాకిస్తాన్‌ను ఉత్తర బెంగాల్, చిట్టగాంగ్, సైల్‌హట్, దక్షిణ బెంగాల్ రాష్ట్రాలుగా విభజించాలని క్రిస్టియన్ నాయకుడు డి. ఫజ్‌లుద్దీన్, వంజాట్ ఇత్తెహాద్ పాకిస్తాన్ అధ్యక్షుడు మాలిక్ నావిద్ అహ్మద్ కోరగా, వచ్చే పాకిస్తాన్‌ను చిన్నచిన్న రాష్ట్రాలుగా విభజించవలసిన అవసరాన్ని అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రెహ్మాన్ వక్కాణించారు.

అయూబ్‌ఖాన్ బ్రిటన్ వెళ్ళడానికి సన్నాహాలు పూర్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 23

పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ బ్రిటన్ వెళ్ళటానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారని కరాచీనుండి వెలువడే వార్తికపత్రిక ప్రకటించిన వార్తలవల్ల తెలుస్తున్నది.

వైద్య చికిత్స నిమిత్తం ఆయన బ్రిటన్ వెళుతున్నట్లు పైకి అనుకొంటున్నారు. పార్టీ నిధులను దుర్వినియోగం చేశారని, అందువల్ల శ్రీ అయూబ్‌ఖాన్‌పై న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్న సమయంలో ఆయన బ్రిటన్ వెళ్ళడం గమనించదగిన విషయంగా పేర్కొనబడుతున్నది.

మాజీ న్యాయశాఖ మంత్రి, భారతదేశంలో పాకిస్తాన్ మాజీ రాయబారి శ్రీ ఎ. కె. బ్రోహి అయూబ్ తరపున న్యాయవాదిగా వనిచేస్తాడు. కాని 1962 లో అయూబ్ ప్రభుత్వాన్ని విమర్శించినవారిలో శ్రీ బ్రోహి ఒకడు.

శ్రీ ఆయూబ్‌ఖాన్‌కు విదేశ బ్యాంకులలో దాదాపు రు. 70 కోట్లు వున్నట్లు ముస్లిమ్ లీగ్ నాయకుడు శ్రీయన్. హెచ్. ఖాన్ అంటున్నాడు.

రాష్ట్రపతితో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 23

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ రోజు రాష్ట్రపతి వి. వి. గిరిని రాష్ట్రపతి భవన్‌లో కలుసుకున్నారు.

మత కల్లోలాలు అణిచివేయడానికి చర్యలు

సమాచారశాఖ మంత్రుల సమావేశం తీర్మానం

శ్రీనగర్, అక్టోబర్ 23

ఇటీవల తలెత్తిన మతకల్లోలాలపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తూ రాష్ట్ర సమాచార మంత్రుల సమావేశం వేడోక తీర్మానాన్ని ఆమోదించింది.

మతకల్లోలాలను నివారించడానికి కట్టుబిట్టమైన చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

మత కల్లోలాలలో పాల్గొన్న వ్యక్తుల్ని తీవ్రంగా శిక్షించాలని సమావేశం కోరింది.

వార్తా పత్రికల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుసమస్య

వార్తాపత్రికల ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రాల సమాచారశాఖ మంత్రుల సమావేశం ధృవీకరించింది.

ఈ కార్పొరేషన్ ఏర్పాటుకు అవసరమైన రు. 3 కోట్లు పెట్టుబడిని కేంద్రం సమకూర్చుతుంది.

కేంద్ర ప్రభుత్వంపై అభిశంసనను బలపరచబోము

శ్రీ ఎ. కె. గోపాలన్ వెల్లడి

మద్రాసు, అక్టోబరు 23

రాజ్‌బ్ శిథిలగ్రహ ఉదంతంపై కేంద్ర ప్రభుత్వాన్ని అభిశంసించే ఏతీర్మానాన్నీ తమ పార్టీ బలపరచబోదని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ చెప్పాడు.

ఈ ఆంశంపై తమ పార్టీ కొన్ని విమర్శలు చేస్తుందని, అయితే అభిశంసన తీర్మానమేదైనా వస్తే దానిని బలపరచబోమని అయన చెప్పాడు.

అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్, అక్టోబరు 24

ఆంధ్రరాష్ట్రీయ వాణిజ్య ప్రదర్శనల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాల్గొంటున్నది.

వచ్చే సంవత్సరం మార్చి నెల 1 నుండి 10 వ తేదీవరకు జరిగే లిస్బన్ వాణిజ్య ప్రదర్శన కొరకు, ఫిబ్రవరి 28 నుండి మార్చి 20 వ తేదీవరకు జరిగే ట్రిపోలీ వాణిజ్య ప్రదర్శన కొరకు రెండు వేర్వేరు వస్తుల ఏర్పాటు చేయబడినవి.

రాష్ట్ర ప్రభుత్వ ఎగుమతుల పెంపుదల డైరెక్టరేట్ వీటికి పనుల్యయ సంస్థగా వుంటుందని డైరెక్టర్ శ్రీ ఎ. సి. రామారావు విన్న ఇక్కడ తెలిపాడు.

ఈ రెండు ప్రదర్శనలలోను రాష్ట్రంలో నుండి పాల్గొనేవారందరికీ అవసరమైన వసతి సహాయాన్ని తన సంస్థ అందజేస్తుందని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎ. వి. ప్రసాద్ చెప్పాడు.

ఉదయపూర్ మహారాణా ఔదార్యం

ఉదయపూర్, అక్టోబరు 22

ఛాతిరాల వారికి ఉచ్చేవాన్ని కేంద్రంగా తన భారతన భవనాలను తీర్చిదిద్దే నిమిత్తం ఉదయపూర్ మహారాణా భగవత్ సింగ్ ప్రజాధర్మ కర్తృత్వ నంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఉదయపూర్‌లోని ముఖ్య భవనాన్ని ప్రభుత్వపరంగా మారుస్తూ మార్చారు.

ఇందుకు గత 1400 సంవత్సరాలకు చెందిన రాజ్యాంగిక చిత్రాలను, అవశేషాలను వుంచటం జరుగుతుంది.

అత్యుగౌరవాన్ని, స్వావలంబనను ప్రోత్సహించే ఇతర సంస్థలకు ఈ పంస్థ తన ఆదాయాలనుండి ఆర్థిక సహాయాన్ని అంద జేస్తుంది.

దసరా పండుగ సందర్భంగా తన భవనంలో ఏర్పాటు చేయబడిన ఉత్సవాలలో మహారాణా పై విషయాన్ని ప్రకటించారు.

ఈ సంస్థ సమర్థవంతంగా పనిచేయటానికి వీలుగా ఆయన రు. 11 లక్షల విలువైన ఆస్తిని ప్రకటించారు.

ఈసందర్భంలో ఆయన ప్రసంగిస్తూ తన పూర్వీకుల పవిత్ర చిహ్నాలు మాత్రమే తన దగ్గర గలవని, విస్తార్థ ప్రజాసేవ కొరకు వాటిని భారత ప్రజలకు అప్పజెప్పటానికి గర్విస్తున్నానని ఆయన అన్నాడు.

వంశ పారంపర్యంగా వున్న ఆస్తుల విలువను ఆయన అంచనా వేయలేక పోయినప్పటికీ, అవి కోట్ల విలువ చేయగలవని అన్నారు.

ఈ ఆస్తులను విదాళంగా ప్రకటించటంలో తన కుటుంబ సభ్యుల ఆమోదాన్ని పొందానని చెప్పాడు.

దేశంలో ప్రస్తుతం నెలకొనివున్న పరిస్థితిగూర్చి ఇలాగనేపు ఆయన వ్యాఖ్యానించాడు.

స్వాతంత్ర్య సమరాన్ని అనంతరం మన వ్యక్తిత్వం పూర్తిగా దెబ్బతిన్నదని, వ్యక్తిత్వం లేకుండా ఏ దేశం తన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోలేదని అన్నాడు.

అపూర్వమైన సంస్కృతి, సాంప్రదాయాలు గల పూరాతన వర్షిత భారతదేశానికి కలదన్నాడు.

ప్రస్తుత ఆందోళనకరమైన పరిస్థితులకు కమ్యూనిజం పరిష్కార మార్గాన్ని కనుగొనగలిగినట్లయితే దాన్ని అంగీకరించడానికి మనం భయపడరాదన్నాడు. కాని అలాంటి కమ్యూనిజం భారతీయ పరిస్థితులకు అనుగుణంగా వుండాలని చెప్పాడు.

తమిళనాడు శాసన సభ్యుల దినభత్యం పెంపు

మద్రాసు, అక్టోబరు 24

తమిళనాడు రాష్ట్ర శాసన సభ్యుల దినభత్యాన్ని రు. 15 నుండి రు. 20 కు పెంచినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ పెంపుదల శాసన మండలి సభ్యులకు గూడా వర్తిస్తుంది.

1969 ఏప్రిల్ మొదటి తేదీ నుండి ఇది అమలులో కి వస్తుంది.

నెలజీతం తీసుకోని సభ్యుల దినభత్యాన్ని 25 రూపాయలనుండి 30 రూ పా య లకు పెంచారు.

పరిమిత హాజరైన సభ్యులు మాత్రమే దినభత్యం తీసుకోటానికి అర్హులని ప్రభుత్వం తెలియ జేసింది.

దులీప్ ట్రోఫీ ఫైనల్స్‌లో వెస్ట్ జోన్‌చే 3 వికెట్లకు 95

అహమ్మదాబాద్, అక్టోబరు 24

నార్త్ జోన్-వెస్ట్ జోన్‌ల మధ్య జరుగుతున్న దులీప్‌ట్రోఫీ ఫైనల్స్‌లో లంచ్ విరామ సమయానికి వెస్టుజోన్ ఆట 3 వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది.

చౌహాన్ 6 పరుగులతో మహేంద్రమోర నాథ్ చేతిలో అవుటయ్యాడు. అప్పటికి వెస్టు జోన్ 10 పరుగుల మాత్రం చేసింది. త్వాత వాడేకర్ అమరనాథ్ చేతిలో 12 పరుగులకే అవుటయ్యాడు. దీనితో వెస్టుజోను 22 పరుగులకు రెండు వికెట్లు పోగొట్టుకుంది.

హిమాలయ శిఖర అధిరోహణకు స్త్రీల జట్టు

టోక్యో, అక్టోబరు 23

24, 787 అడుగుల ఎత్తుగల 'అన్నపూర్ణ' హిమాలయ శిఖరాన్ని ప్రపంచంలో జపాన్ స్త్రీల జట్టు ఎక్కటానికి ప్రయత్నిస్తున్నది.

ఈ జట్టులో అందరూ స్త్రీలు ఉంటారు. ఇంతవరకుందు సంపూర్ణంగా స్త్రీ బృందం ఏ జట్టు హిమాలయ శిఖరాన్ని అధిరోహించలేదు.

36 సంవత్సరాల వయస్సుగల ఎవరెస్టియాకి ఈ జట్టుకు నాయకత్వం వహిస్తారు.

బొంబాయిలో శిక్షణకు దురాని

బొంబాయి, అక్టోబరు 23

బొంబాయిలో క్రికెట్ క్రీడాకారులకు ఇస్తున్న శిక్షణకు సలీమ్ దురాని, జేజే దాయి (బెంగాల్ వికెట్ కీపర్), వి. వి. ఆసిఫ్ (ఉస్మానియా యూనివర్సిటీ వికెట్ కీపర్) లను ఆహ్వానిస్తారు.

సలీమ్ దురాని వివరిస్తారిగా వెస్టు ఇండీసులో ఆడాడు 34 సంవత్సరాలుగల దురాని 40 వెస్టు ఇన్నింగ్సులో 935 పరుగులు చేశాడు.

జేజేదాయి బెంగాల్ వికెట్ కీపర్. ఆసిఫ్ కంబైన్డ్ యూనివర్సిటీ టీము వికెట్ కీపరుగా న్యూజీలాండు టీముతో ఆడాడు.

జెక్ వాలీబాల్ బృందం పర్యటన రద్దు

న్యూఢిల్లీ, అక్టోబరు 23

ఈ మాసం చివరికో పర్యటించవలసిన చెకోస్లావేకియా వాలీబాల్‌జట్టు పర్యటన రద్దయిందని తెలుస్తోంది.

తమ దేశ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఈ పర్యటన రద్దు చేయబడిందని చెకోస్లావేకియారాయబారి కార్యాలయం వాలీబాల్ ఫెడరేషన్‌కు తెలియజేసింది.

అయితే చెకోస్లావేకియాబృందపు పర్యటన పూర్తిగా రద్దు అయినట్లు భావించ నవసరం లేదని, ఆ తర్వాత రావచ్చని ధిల్లీ వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ ఆశిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ బ్రిడ్జి బోర్డు మొట్ట ఫలితాలు

ఇక్కడ మొదటిసారిగా జరిగిన ఆంధ్ర ప్రదేశ్ బ్రిడ్జి బోర్డుమెంబర్స్, అజంతాయ్ మెమోరియల్ క్లబ్. తెలిజట్టు రోలింగు ట్రాఫీ గెల్చుకుంది. డాక్టరు సాంబశివరావు జట్టు రన్నర్స్ బహుమతి పొందింది.

విజేతలైన అజంతాయ్ క్లబ్‌కు శ్రీ ఎన్. వెంకటరావు నాయకత్వం వహించారు మిగతా సభ్యులు సి, సాంబశివరావు, కె. సుబ్బారావు, కె. అంజనేయులు, టి. వి. సుబ్బారావు, యమ్. సత్యన్నారాయణ.

పెర్షయెత్తున కర్షకులు జరిగిన ఫలితంగా పెరాదెనియా విశ్వవిద్యాలయాన్ని మూసి వేస్తూ సింహళం విశ్వవిద్యాలయం అధికారులు ఉత్తర్వులు జారీచేశారు.

తమిళనాడు జౌళి కార్మికుల సమ్మె హెచ్చరిక

తమిళనాడు, అక్టోబరు 24

అక్టోబరు 27 న ఒకరోజు విరసనసమ్మె చేస్తామని, అప్పటికి తమ డిమాండ్లను అంగీకరించకపోతే నిరవధిక సమ్మె జరపగలమని తమిళనాడు ఆక్రమాంబ జౌళి ఉద్యోగుల సంఘం ప్రకటించారు.

ఆర్కాయాంబ మిల్లు ఉద్యోగులు, కార్మికుల యూనియన్ తొమ్మిదో వార్షిక సమావేశంలో ఏర్పాటైన సభకు అధ్యక్షత కార్మిక మంత్రి శ్రీ జి. పండీవరెడ్డి హాజరయ్యారు. మంత్రికి స్వాగతోపన్యాసం చెబుతూ యూనియన్ ఆర్యాజిడు శ్రీ భాషాకారి ఈ విషయం వెల్లడించారు. ఈ సభకు శివకామి చాలీసుం చెయ్యాదని అంతకుముందు, కార్మిక పంచదార మిల్లు కార్మికుడు, సత్యన్నారాయణ కుడు పెద్దఎత్తున ప్రదర్శనలు జరిపారు.

మంత్రి ప్రసంగిస్తూ సమ్మె చేయటం కార్మికుల ప్రజాసు హక్కని అన్నాడు. రెండవ రోజు చేతనాదోడ్డ విద్యార్థులను ఆయిలు విడిచిపెట్టడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నదన్నాడు. ఈ సమ్మె నిరాయుధ సత్యాగ్రహంగా అయిలు జరగటానికి వ్యవసాయ సంఘాన్నొకదాన్ని ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం తలపెట్టినట్లు మంత్రి తెలిపాడు.

రాష్ట్రంలోని పంచదార పరిశ్రమను విషయం వెల్లడించాడు. ఈ సభకు శివకామి చాలీసుం చెయ్యాదని అంతకుముందు, కార్మిక పంచదార మిల్లు కార్మికుడు, సత్యన్నారాయణ కుడు పెద్దఎత్తున ప్రదర్శనలు జరిపారు.

నీతో! ఏమిటేగతా! అరే!
ఇక్కడ వాలిందేమిటి?
నీ సన్నిని మొగుడి పనేనా?
అయ్యెయ్యో దౌర్భాగ్యుడు.
పాలుగారే బుగ్గల మీద,
ఈ నెత్తురు
గీతలేమిటి? భ్రష్టులు!



పురజనుల కోరికపై విజయవాడ లీలామహల్‌లో 4 వ వారం పొడిగింపు

14 మందిని హత్య జేసిన భూస్వాములు

పాట్నా, అక్టోబరు 14

బీహార్‌లోని ఉమర్‌పూర్ దియారా గ్రామంపై ఉత్తర ప్రదేశ్‌లోని నార్తా గ్రామ భూస్వాములు దాడిచేసి విచక్షణా రహితంగా తుపాకులు పేల్చి 14 మందిని పొట్టనబెట్టుకున్నారు.

విన్న జరిగిన ఈ ఘటన నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

బీహార్‌లోని గ్రామం చిక్కాడ సబ్ డివిజన్‌లోవిది, ఉమర్‌పూరి దియారానార్తా గ్రామాలు రెండు పరిహద్దు గ్రామాలు.

నార్తా భూస్వాములు జరిపిన కాల్పులలో 14 మంది మృతి చెందడమేగాక 16 మంది గాయపడ్డారు. గాయపడిన వారు బిక్కార్ ఆస్పత్రిలో విషమ పరిస్థితిలో నున్నారు.

14 మంది మృతదేహాలను దాడి చేసిన భూస్వాములు తీసుకొని వెళ్ళారు.

రైల్వేలచే ఆదనంగా 7 వందల స్లీపర్ కోచ్‌ల ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 23

నార్తవ వండవర్ష ప్రణాళికలో ఆదనంగా 7 వందల మూడవ తరగతి స్లీపర్ కోచ్‌లను ఏర్పాటు చేయటానికి రైల్వేలు అధికారులు అంచనా వేస్తున్నారు.

దేశంలో ప్రస్తుతం 1300 స్లీపర్ కోచ్‌లు ఉన్నాయి. ఈ 700 స్లీపర్ కోచ్‌లను ఏర్పాటు చేయటం ద్వారా రాబోయే పూటి ప్రయాణం చేసే అన్ని రైళ్ళలోనూ మూడవ తరగతి ప్రయాణీకులకు స్లీపింగ్ కోచ్‌లు ఏర్పాటవుతాయి.

మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో రెండవ తరగతి స్లీపర్ కోచ్‌లను మరో 60 పెంచటానికి ఏర్పాటవుతున్నాయి. నార్తవ ప్రణాళికాంతంలోగా ఈ కోచ్‌ల నిర్మాణం పూర్తవవచ్చు.

దేశంలో గల 7500 రైల్వే స్టేషనులలో నార్తవ ప్రణాళికాంతంలోగా సకలవిధసౌకర్యాలను ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం 6000 స్టేషనులలో కనీస సౌకర్యాలున్నాయి.

వెస్పా స్కూటర్ల తయారీ

పూనా, అక్టోబరు 24

వెస్పా స్కూటర్లు తయారుచేసే బజాజ్ ఆటోసంస్థ, నేటితో లక్ష స్కూటర్ల ఉత్పత్తి పూర్తిచేసింది.

ఈ సందర్భంగా నవంబరు 8 న ప్యాక్ట తీలో జరిగే ఉత్సవానికి కేంద్ర పారిశ్రామిక కాభివృద్ధి మంత్రి శ్రీ పకృద్దీన్ అలీ అహ్మద్ అధ్యక్షత వహిస్తారు.

ఇక్కడికి సమీపంలో చించవాడ్‌లోవున్న ఈ ప్యాక్టరీ 1960 జూన్ 15 న ఉత్పత్తిని ప్రారంభించింది. నెలకు 2500 స్కూటర్ల చొపున ఉత్పత్తి చేస్తున్నది.